60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 18
21-4-1989
నెల్లూరు
శుక్రవారం
14 పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

పిచ్చి చేష్టలతో రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేట్లున్నాడు రామారావు!

పచ్చ తుపాకులతో విధ్వంసం సృష్టిస్తారా?

స్తబ్దుగా వున్న రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని, తుపాకుల బహుమతి ప్రకటనతో సంచలనాత్మకం చేశారు ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు. విశ్వామిత్ర పై విమర్శనాస్త్రంకూడా అరిగి మొద్దుబారి పోవడంతో ప్రత్యర్థులను కొట్టడానికి ఏ సాధనం దొరకక చికాకు పడుతుండిన ప్రతిపక్షాలకు ఈ తుపాకులు మంచి కాలక్షేపం కల్గిస్తున్నాయి. దాదాపు అన్ని ప్రతిపక్షాలూ ఈ నూతన విధానంపై విరుచుకపడ్డాయి. కాంగ్రెస్, సి పి ఐ, బి జె పి నాయకులు దీన్ని చాలా తీవ్రమైన విషయంగా పరిగణిస్తున్నారు. తెలుగుదేశ వర్గాలుకూడా ఈ విధానంపట్ల సుముఖతతోలేవు.

మరో ఆరేడు నెలలో ఎన్నికలు జరుగనున్న సమయంలో ప్రతి గ్రామానికి రెండేసి తుపాకులకు లైసెన్సు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకోవడం పట్ల అందరు రాజకీయ వాదులలో భయాందోళనలు వ్యక్తమౌతున్నాయి. కేవలం నక్సలైట్ల బెడద నివారించడంకోసం ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నాడని ఎవ్వరూ విశ్వసించడంలేదు. సుశిక్షితులైన పోలీసులు, సి ఆర్ పి దళాలు సంవత్సరాల తరబడి అడవులలో మకాం పెట్టి సాధించలేని కార్యాన్ని, తుపాకి అంటే ఏమిటో తెలియని గ్రామస్థుల చేతికి ఆయుధాలు ఇచ్చినంత మాత్రాన నెరవేరుతుందనుకోవడం మూర్ఖత్వం. పోలీసు స్టేషన్లపైనే దాడులు చేసి, ఆయుధాగారాలను దోచుకుంటున్న నక్సలైట్లకు, పల్లెటూళ్ళ జననుంచి తుపాకులు పెరుక్కుని పోవడం పెద్ద కష్టమైన విషయంకాదు. నక్సలైట్లకు శ్రమ, ఖర్చు లేకుండా వందలకొద్దీ ఆయుధాలను ప్రభుత్వమే సమకూర్చి పెట్టినట్లవుతుంది. దీనివల్ల.

హైదరాబాదు వృత్తాంతం

అసలీ పథకం ప్రకటించడం వెనుక ఎన్టీఆర్ ఉద్దేశ్యం నక్సలైట్ల నివారణ అంటే ఎవ్వరూ నమ్మడంలేదు. నక్సలైట్ల కోసం గ్రామాలకో తుపాకులను పంచిపెట్టడానికి ఏ పోలీసధికారీ ఒప్పుకోడు. రామారావు ఈ నిర్ణయం ప్రకటించే ముందు ఏ పోలీసు అధికారినీ సంప్రదించలేదని తెలుస్తున్నది. మంత్రిమండలి సమావేశంలో సినిమా ఫక్కీలో ఆయన ప్రకటన చేయగానే మంత్రులు, బయటవేచివున్న అధికారులు బిత్తరపోయారు. కొందరుమంత్రులు సాహసించి దీనిపట్ల తమ అభిప్రాయం వ్యక్తంచేయబోతే-ఆయన వారిని ఈసడించుకొని, మాట్లాడవద్దని గద్దించారట. మంత్రులందరూ కుక్కిన పేనుల వలె ఆయన ఉపన్యాసానికి తలలూపి కూర్చుండి పోయారట.

అధికారులు, మంత్రులు, ప్రతిపక్షాలు ఇంతగా వ్యతిరేకించినా ఈ పథకం పట్ల ఎన్.టి.ఆర్. అంత పట్టుబట్టడం వల్లనే, ఆయన చిత్తశుద్ధిపట్ల అనుమానాలకు ఆస్కారమేర్పడుతున్నది. గ్రామాలలో తుపాకులిచ్చి, వారిలో కమిటీలు ఏర్పాటు చేసి, నక్సలైట్ల నుంచి ఆత్మరక్షణ చేసుకోవడంతోపాటు ఎక్సైజ్, అటవీ, గిరిజన సంక్షేమ అధికారులపై విజిలెన్సు సెల్సుగా పనిచేయుండాలని ఎన్టీఆర్ సంకల్పం. ఈ మాటలను ప్రతిపక్షాలు విశ్వసించడంలేదు. ప్రతి గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలను కొందరిని ఎంపికచేసి, వారికి తుపాకులిచ్చి గ్రామంలో భయానక వాతావరణం సృష్టించి, అధికారులను లొంగదీసుకొని రేపటి ఎన్నికలలో పార్టీకి తిరుగులేని పరిస్థితి కల్పించడం ఎన్టీఆర్ లక్ష్యమని ప్రతిపక్షాల అనుమానం.

తెలంగాణా గ్రామాలు పెత్తందారీ తనానికి పెట్టింది పేరు. భూస్వాముల దౌర్జన్యానికి నిస్సహాయంగా తలవంచే గ్రామాలు అసంఖ్యాకం. ఇప్పటివరకు వట్టిమాటలతో బెదరిస్తున్న భూస్వాములకు తుపాకులు చేతిక్కితే, ఇక వారి గ్రామాలలో వారి మాటకు ఎదురుచెప్పే సాహసం ఎవరూ చేయలేరని, ఆ దౌర్జన్యంతో ఎన్నికలలో రిగ్గింగుకు పాల్పడే ప్రమాదముందని రాజకీయ పరిశీలకుల భావన.

ఈ భయంతోనే ప్రతిపక్షపార్టీ నాయకులు ఎట్టిపరిస్థితులలోను ఈ తుపాకుల బహుమతిని అమలు జరగకుండా చూడాలనే పట్టుదలతో వున్నారు. ఈ విధానం ద్వారా 'ప్రజలలో పిరికితనం పెరగ్రోలు

-కొరవ 8 వ పేజీలో

పినాకిని తీరం

రాధాకృష్ణశర్మ

[illegible]

జమీన్‌రైతు

విద్యుచ్ఛక్తి పరిస్థితి

యూనిట్‌కు 16 పైసల వంతున విద్యుచ్ఛక్తి రేటు పెంచే ఆలోచన వున్నదని మంత్రి శ్రీ రామయ్య తిరుపతిలో చెప్పారు. మామూలు బస్ చార్జీ కిలోమీటరుకు ఒకటిన్నర పైసలు పెంచకుంటే బరువు మోయలేమని రోడ్డురవాణాసంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ దొర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. పెంపకం విషయంలో ప్రజాభిప్రాయం ఏవిధంగా వుండగలదో తెలుసుకోడానికి ప్రభుత్వం వీరి ద్వారా ఈ సూచనలు వదలినట్లుంది. రేట్ల పెంపకానికి ప్రజాభిప్రాయం ఎప్పుడూ సుముఖంగా వుండదనేది తెలిసిన సత్యమే. ఈ రెండింటి విషయంలోనూ అంతే!

విద్యుచ్ఛక్తికి సంబంధించి రేటు పెంపకభారం రైతాంగం మీద వుండబోదని మంత్రి చెప్పారు. అంతవరకైనా సంతోషమే. కాని వ్యవసాయ పంపుసెట్లకు పెంచడమంటే ఫ్లాట్ రేటు పెంచాలి. ఫ్లాట్‌రేటు పెంచడమంటే కాంగ్రెస్ ప్రభుత్వమే మేలనిపించడంగా వుంటుంది. అది ఇష్టంలేక పెంపకంనుండి మినహాయిస్తున్నామంటున్నారు గాని, రైతులను దయదలచి మాత్రంకాదు! ఎలక్ట్రిసిటీ చార్జీల పెంపకం ఇతరవర్గాలవారికికూడా బరువు భారమే కాకుండా, కష్టనష్టాలను కూడా కల్గిస్తుంది. ముఖ్యంగా పరిశ్రమలకు విద్యుత్ రేటును పెంచడమంటే, పారిశ్రామికోత్పత్తుల ధరలు పెరిగి, ఆ భారం తిరిగా సామాన్య ప్రజలమీదనే పడుతుంది! దొంగతనాన్ని అరికట్టి, సకాలంలో బిల్లులుపంపి వసూలుపట్ల ప్రత్యేక శ్రద్ధవహించడంవంటి కొన్నిచర్యలు తీసుకోగలిగితే రేటు పెంచాల్సిన అవసరం వుండదు.

ప్రస్తుతం కలవరపరుస్తున్న సమస్య విద్యుచ్ఛక్తి చార్జీల పెంపకంకాదు; కొరత, కోతలే! విద్యుచ్ఛక్తి కొరతకు వర్షాభావమే కారణమని గతసంవత్సరం వరకు చెప్పుకోడానికి, సమర్థించుకోడానికి అవకాశం వుండింది. ఈ సంవత్సరం పుష్కలంగా సకాలంలో వర్షాలు కురిసి, రిజర్వాయర్లు నిండాయి. జలవిద్యుదుత్పత్తికి కొరత వుండబోదనే అభిప్రాయం కలిగింది. కాని ఆ ఆశ ఎంతోకాలం నిలవలేదు; తిరిగా ఈ సంవత్సరమూ ముందుగానే కోత విధించక తప్పలేదు; ముప్పయ్యితో ప్రారంభమైనకోత అరవై శాతానికి పెంచకా తప్పలేదు; శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గిపోయిన దృష్ట్యా, అక్కడ విద్యుదుత్పత్తినిల్చిపోయి, కోత ఇంకెంతకాలానికి పెరుగుతుందో తెలియని అనిశ్చిత అయోమయపరిస్థితి దాపురించింది. విద్యుత్‌కోత కారణంగా పరిశ్రమలు మూతబడుతాయి; పారిశ్రామికోత్పత్తులు తగ్గిపోతాయి; పారిశ్రామికాభివృద్ధి కుంటుబడుతుంది. వ్యవసాయానికి ఎక్కువకోత లేదన్నట్లుగా, దానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లుగా మొసలికన్నీరు కారుస్తున్నారుకాని, వాస్తవానికి విద్యుత్ సరఫరా చాలినంతలేక, వున్నదీ సకాలంలో జరగక పైర్లు దెబ్బతింటున్నాయి. అటు వర్షాభావం, ఇటు విద్యుత్ కొరత... రైతు రెండువిధాలుగా నష్టపోతున్నాడు; అతడికి గోడదెబ్బ చెంపదెబ్బ కూడా తగులుతున్నాయి. ఇటు వ్యావసాయికంగానూ, అటు పారిశ్రామికంగానూ దెబ్బతగిలితే, రాష్ట్ర పురోభివృద్ధి ఎంతగా కుంటుబడిపోతుందో, మూడునాలుగేళ్ళుగా ఇదే పరిస్థితి అయినప్పుడు దాని సంచిత దుష్ఫలితం ఎంత దారుణంగా వుంటుందో వూహించుకుంటే రాష్ట్రాభివృద్ధిని కాంక్షించేవారు క్రుంగిపోవలసివస్తుంది. పరిశ్రమలు, వ్యవసాయరంగాలే కాకుండా; నిత్యజీవితంలో ఇతర అనేక కార్యక్రమాలకు విఘాతం కలుగుతుంది. అవేకాదు- దీపానికి, పంకాకు కూడా నోచుకోక వేసవితాపానికి తట్టుకోలేక కొట్టుకుంటున్న మూగప్రజా ఒకటుంది.

రాష్ట్రాభివృద్ధి అన్నిరంగాలలో కుంటుపడడానికి, అన్నివర్గాల ప్రజలు బాధలనుభవించవలసిరావడానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వము, ముఖ్యమంత్రి రామారావు విద్యుచ్ఛక్తి పథకాలను నిర్లక్ష్యం చేయడమే! గత ఆరేళ్ళుగా థర్మల్ విద్యుదుత్పత్తి ఒక్క యూనిట్‌కూడా పెరగలేదంటే, ఆ నిర్లక్ష్యం ఎంత తీవ్రమైనదో విదితమవుతుంది. తప్పుపనుప్పు ఆడికాదు. ఈ గడ్డుపరిస్థితి నుండి రాష్ట్రము, రాష్ట్ర ప్రజలు బయటపడేమార్గం ఎట్లా అనేదే ఆలోచించాలి. కేంద్రం రాష్ట్రప్రభుత్వానికి పూర్తి సహాయ సహకారాలందించి, ఇతర రాష్ట్రాలనుండి విద్యుత్తును ఇప్పించి రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలి!

జమీన్‌రైతు

21-4-1939
20 పేజీలు అణా

50 ఏళ్ల క్రితం ఈ వారం

రూజ్‌వెల్టు సందేశం

స్వతంత్ర రాజ్యాలను ఆక్రమించ దేయబోవడని హిట్లరు, ముస్సోలినీలు హామీ యివ్వాలి.

హామీయిస్తే జర్మనీ, ఇటలీల ఆర్థికాభివృద్ధికి అమెరికా తోడ్పడుతుంది.

ఈ సందేశాన్ని బ్రిటను, ఫ్రాన్సు, రష్యా దేశాలు హర్షించాయి. ఇటలీ, జర్మనీలు 28 తేది ప్రకటిస్తాయి.

నెల్లూరుముచ్చట్లు

(విమర్శకుడు)

బుచ్చి రి. ఇన్‌స్పెక్టరు ఐ. పి. ఎస్. ఆఫీసరు కాలేదేమో, ఇండిపెండెంట్ ట్రెయినింగ్ కోసమో, రెండుమాసాలు బుచ్చిరెడ్డిపాళెం ఇన్‌స్పెక్టరుగా కె. వి. రావి, ఐ. పి. ఎస్. గారిని వేస్తువేశారు. విరివితం అలవెన్సుతో జీతానికి రు.600.

దీన్ని మేము "ఆర్. ఐ. పోస్టుకు రెండు మాసాలకు రు 1200 లు వృధా వ్యయమా" అని విమర్శిస్తాము.

తివ్వరాజుగోతో "మంత్రి గోపాలరెడ్డిగారి స్వగ్రామాభిమానము. అధికార దుర్వినియోగము" అను కోట్ల అక్షరాలతో పెద్ద పోస్టరుతో వేస్తుంది.

వ్యతిరేకపత్రికలకు రైతేనా?

"జిల్లామంత్రి గోపాలరెడ్డి గారి మామ, రాపూరుతాలూకా మైకా లొక్కలలో అక్రమముద్వారా లక్షాధికారులైన తిక్కవరపు రామిరెడ్డిగారి అధికార దుర్వినియోగము" అని అసంబద్ధ వర్తమానంతో విమర్శిస్తవి.

విమర్శనం ధోరణి యిలా వుంటుంది.

* * *

వకీళ్లు జాగ్రత్త!

14 తేది రాత్రి వకీలు మారె కొండయ్యగారి మిద్దెమీదకు దొంగలు వచ్చి వెండిసామానూ బంగారు నగలు వస్తువులు మూటకట్టి రిజర్వు వదిలి పోయినట్లు తెలుస్తుంది. అక్కడ అరిగిన పరిస్థితులు గమనిస్తే అక్షీభరం పోలీసు వారు రామిరెడ్డియొక్క రిజర్వు పెట్టి దొంగలన్నది అని పిస్తుంది. పోలీసులు దీన్ని సులభ దృష్టితో చూడగూడదుసుమా!

నెల్లూరుజిల్లా కాంగ్రేసు పేదవారి సంఘము

మొన్నటి జిల్లాకాంగ్రేసు ఎన్నికల బట్టి చూడగ నేటి సంఘము ధనిక వర్గములుగల సంఘముగా ఏర్పడుచున్నది. దీనిద్వారా పేదవారి కష్టములు తీరవు గావున పేదవారలంతా ఒక కాంగ్రేసు సంఘముగా ఏర్పడ వలసినట్లు ఏర్పడుచున్నది. అట్టి అభిప్రాయములుగల వారందరు ఒప్పుకొన్నట్లు నాకు తెలుపవలెను.

రూములూరు పద్మనాభయ్య,
నెల్లూరు.

ప్రజలకంటే విశ్వామిత్ర ముఖ్యమా?

జనవాణి

ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు సొంత చలనచిత్ర నిర్మాణంపై సి. పి. ఐ. నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు చేసిన అభ్యంతరం సంతోషించదగ్గదే. ఇది అందరూ ఒప్పుకుని తీరవలసిన విషయం. ఎందుకంటే ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి స్వంతసినిమా నిర్మాణం అంటూ ఎంతో అమూల్యమైన ప్రభుత్వ సమయాన్ని తన స్వంత వ్యాపారంకోసం వినియోగించుకోవడం ఎంతవరకుసమంజసమో రాష్ట్ర ప్రజలే ఆలోచించాలి.

తెలుగుదేశం పార్టీనుంచి రోజురోజుకూ శాసనసభ్యులు వైదొలగడం చూస్తుంటే రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశంపై విశ్వాసం తగ్గిపోతున్నదనిస్పష్టమవుతోంది. 'నాదగ్గరేముంది బూడిద! నేను సన్యాసిని' అంటున్న ఎన్. టి. రామారావుగారు 'విశ్వామిత్ర' చలనచిత్రం నిర్మించడం దేనికి? ప్రజల బాగోగులను పట్టించుకోకుండా శ్రీ రామారావు (వి) చిత్ర రాజకీయ వ్యాపారం చేయడం హాస్యాస్పదం.

రామనపాళెం -పి. వి. రెడ్డి

కాలుష్యాన్ని నివారించండి

కోవూరు థర్మల్ స్టేషన్ నుండి వెలువడుతున్న పొగద్వారా వచ్చే బూడిద, బొగ్గుపొడివల్ల కోవూరు పరిసర ప్రాంత ప్రజానీకం అనారోగ్యం పాలవుతూంది. ఈ వేసవికాలంలో బయట నిద్రించడంవల్ల ఈ బూడిద కలసిన గాలి వ్యాపించి పీల్చవలసివస్తూ, శరీరంమొత్తం బొగ్గుపొడి, బూడిదలతో నిండిపోతూంది. సంబంధిత అధికారులు ఈ కాలుష్య నివారణకు తగిన తక్షణచర్యలు గైకొనాలని కోవూరు ప్రజల తరఫున కోరుతున్నాను.

కోవూరు -యం. సాయిరాంరెడ్డి

ధాన్యం రవాణాకు పర్మిట్లు ఇవ్వాలి

నెల్లూరుజిల్లాలో ఈ సంవత్సరం అనేక మండలాలలో నీటికొరత ఏర్పడినందువల్ల కాలువపంట పండింది. పుష్కలంగా నీరు వున్న పెన్నా డెల్టాలోకూడా 'బ్లాస్ట్' అనే తెగులు సోకినందువల్ల పంట దిగుబడి తగ్గిపోయింది. ఇదుగుడు ఏర్పడింది. ఈ ధాన్యాన్ని బాయిల్డ్ రైసుమిల్లర్లు తక్కువ రేటుకు అప్పు అడుగుతున్నారు. ఈ పరిస్థితిలో అధిక పెట్టుబడిపెట్టి పంట పండించిన రైతుకు గిట్టుబాటు ఖర్చులు కూడా లభించక ఆందోళన చెందవలసిన పరిస్థితి కల్గుతున్నది. అందువల్ల ఈ ధాన్యం రవాణా చేయుటకు రవాణాదారు రాష్ట్రానికి రైతుల పేరుమీద పర్మిట్లు ఇచ్చినట్లయితే రైతులు కోలుకొనే అవకాశం వుంటుంది. అందువల్ల జిల్లామంత్రి అయిన శ్రీ రామనారాయణరెడ్డి ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని, పర్మిట్లు ఇప్పించి, రైతులనుఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

-ఈపూరు వెంకురెడ్డి
గుడ్లూరువారిపాళెం

తెలుగు తమిళ వాఙ్మయాలకు వారధి సారథి

శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ

సాహిత్యాన్ని ఒక సువ్రతంగా, ఒక తపస్సుగా ఆరాధిస్తూ, ఉపాసిస్తూ ఉన్న కర్షి వంటి వ్యక్తులలో ఆచార్య చల్లా రాధాకృష్ణశర్మగారొకరు. అనేక భాషలలో సమపార్జించుకొన్న పాండిత్యాన్ని పెద పెద్దులకు గాకుండా, జిగత్తుకే వివిదా గిస్తున్న ఆదర్శప్రాయులు.

సమాజ హితానికి, జనజాగృతికి, దేశ సమైక్యతా సముగ్రతలకు సాహిత్యం ప్రేరక సాధనమన్న సత్యాన్ని తన రచనలద్వారా నిరూపిస్తూ అలుపుసొలుపు లేకుండా, అవి శ్రాంతంగా వివిధభాషలతో తెలుగుభాషను, భారతీయసంస్కృతిని పరిపుష్టమూ, సుసంప న్నమూ కావించడానికి పాటుపడుతున్న భాషాతత్త్వవేత్త శ్రీ శర్మగారు.

మనవిరళమస్స్మృతిస్తూ పదికాలాలపాటు పదిలంగా పాఠకజన చిత్తాలలో హత్తుకొని నిలిచిపోగల ఉత్తమ గ్రంథాలెన్నో రచిం చారు. శర్మగారు ఏది వ్రాసినా విషయ

పూర్ణంగా, వివేచనాపటిమతో, రచనాసౌష్ఠ వంతో సార్థకతను, సమగ్రతను సంత రించుకొంటుంది. నిరంతర పరిశోధనయే ధ్యేయంగా, సత్యతత్త్వాన్వేషణయే కర్త వ్యంగా తాను రచనకు స్వీకరించే ప్రతి విషయాన్ని ఒక క్రొత్త కోణంతో పరిశీ లించి, అవిరళకృషిసల్పుతూ తనదంటూ

ఒక విశిష్టతను, ఒక విలక్షణతను సంత రించుకొన్న విజ్ఞానమూర్తి శర్మగారు.

ఇందుకు ఆయన ఎం.లిట్./పి.హెచ్.డి.

ఆచార్య చల్లా రాధాకృష్ణశర్మ

లకు ఎన్నుకొన్న పరిశోధనాంశాలే నిదర్శ నాలు. "తెలుగు సాహిత్యంలో తమిళ ఎలి మెంట్" అను అంశంపై ఆదర్శ నిడద వోలు వేంకటరావుగారి పర్యవేక్షణలో పరి శోధనా వ్యాసం వ్రాసి మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఎం. లిట్ పట్టము పొందినారు. అదే విశ్వవిద్యాలయంనుండి పర్యవేక్షకులు లేకుండానే స్వయంగా "తెలుగు తమిళములలో రామాయణం" అన్న అంశంపై తులనాత్మక పరిశోధన గావించి పిహెచ్. డి. పట్టా గైకొన్నారు.

షష్టిపూర్తి అభినందన వ్యాసం

పి. వి. రమణారెడ్డి - అగస్త్యరెడ్డి వెంకురెడ్డి

పై రెండు పరిశోధనా వ్యాసాలను అగ్ర మూల్యాంకితమైనవిగా, అవి ఎందరెందరో విద్యార్థులకు, విద్యావేత్తలకు మన్ననలకు పాత్రములైనవి.

డాక్టర్ రాధాకృష్ణశర్మగారు తెలుగు తమిళ వాఙ్మయాలకు వారధిగా, సారధిగా సాహిత్య సమారాధనకు విల్లలు చేసని నిరూపిస్తూ ఉన్నమనిషి. ఉత్తమబోధకు డుగా, ఉదాత్త గ్రంథరచయితగా, విమ ర్శకుడుగా, ఉన్నతపరిశోధకుడుగా తమిళ తెలుగు సాహిత్య సంస్కృతి వికాసానికి పరిశ్రమిస్తున్న విశాలభావుకుడు. ఇంతటి పాండితీపరనిష్ఠులైనా లౌకికని, నిరాడంబరత, వినయము, విజ్ఞత శర్మగారికి సహజభూషణాలు.

శ్రీ చల్లావారి రచనా ప్రపంచం అతి విస్తృతమైనది. ఆయన స్పృశించని సాహిత్య ప్రక్రియలేవేమో? పద్య గద్య కవిత్వాలు, మినీకవితలు, కథలు, ఏకాంకి కలు, నవలలు, జీవితచరిత్రలు, శతకాలు, చారిత్రక గ్రంథాలు, వ్యాసాలు-ఎన్నెన్నో ఒక్క తెలుగులోనేకాదు, ఇతరభాషలలోనూ రచించారు. వారి రచనలన్నీ మనలో ఆలోచనలను రేకెత్తిస్తాయి. ఆయన కలాని కున్న శక్తి అట్టిది.

తెలుగుభాషా వైశిష్ట్యం వివా సా లను అన్యభాషీయులకు, అన్యభాషా సాహిత్యా లను ఆంధ్రులకు అందజేయాలన్నది ఒక విధ్యుక్తధర్మంగా భావించి తదనుగుణంగా కృషిచేసే ఆంధ్ర పండితులలో శర్మగారు ముఖ్యులు. ఇందువలన భావసమైక్యం భాషాసమానఅభివృద్ధి దేశసమైక్యతకు పటిష్ఠమైన పునాది పడుతుందన్న ప్రగాఢవిశ్వాసం శర్మగారిది. ఈ విష యాన్నే ఒక పద్యఖండికలో-

"మనుషులమధ్య జాతులమధ్య
సుహృద్భావ ప్రసూనాలను
వికసింపజేయాలి నా భాష"-అని

వ్రాశుకున్నారు.

ప్రముఖ ప్రాచీనాంధ్ర సాహిత్యాన్ని పదహారువ్యాసాలలో "తెలుంగు ఇలక్కియ పలంజీ" అను పేరుతో తమిళులకు పరి చయం చేశారు. విశ్వనాథవారి వేయిపడ గలు 1968 లోనే "ఆయిరంతలైనాగం" అను పేరుతో తమిళీకరించారు. అనేకాధుని కాంధ్రుల రచనలను కూడా తమిళంలోకి అనువదించి తెలుగు సారస్వత సుధామధు రిమను తమిళులకు చవిచూపించారు. వీరి సంపాదకత్వాననే త్వరలో శ్రీకృష్ణదేవరా యల "ఆముక్తమాల్యద" తమిళంలోనికి అనువదింపబడి ప్రకటింపబడనున్నది.

అట్లే తమిళ గ్రంథాల నెన్నింటినో తెలుగులో అనువదించి ఆ సాహిత్య పు టౌన్నత్యాన్ని ఆంధ్రులకు తెలియబరచి నారు. తమిళ సాహిత్యంలో నవయుగ వైతాళికుడుగా పరిగణింపబడుతూన్న సుబ్రహ్మణ్యభారతిని గూర్చి సవివరముగా మనకు పరిచయంచావించిన ఘనం చల్లా వారిదే.

తిరువళ్ళువర్ 'తిరుక్కురళ్'ను 'తమిళవేదము'గా తెనిగించి యున్నారు. తమిళ ప్రాచీన గ్రంథమైన 'శిలప్ప దిగారం'ను 'మణి మంజీరము' అను పేరుతో ఆంధ్రీకరించారు. ఇంకా 'తమిళ సాహిత్య చరిత్ర', 'ఆధునిక తమిళ సాహిత్య నిర్మాతలు', 'భరతిదాసు తమిళ కవిత' 'తమిళముపై తెలుగు వెలుగు' మున్నగు అనువాదగ్రంథాలు శర్మగారి

—తరువ 8వ పేజీలో

కలెక్టర్ నిర్మొగమాటపు ప్రసంగం

చైతన్యం లేనప్పుడు హరిజనుల సంక్షేమానికి చట్టాలేమీచేయలేవు!

డాక్టర్ అంబేద్కర్ 98వ జయంతి అంబేద్కర్ భవన్ లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమసంఘం నెల్లూరు జిల్లాశాఖ ఆధ్వర్యంలో 14 తేది జరిగింది. సభకు జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజు అధ్య క్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల మత రహిత సమాజ స్థాపనకు డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషి అద్వితీయమని అన్నారు. ఇతర జిల్లాలతో పోల్చిచూస్తే నెల్లూరు జిల్లాలో చైతన్యం తక్కువని, ఉద్యోగ సంఘాల నాయకులు

సింహాపురి

గ్రామాలకువెళ్ళి హరిజన గిరిజనులను చైతన్యవంతులనుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పురోద్బోధించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్రీ రోడ్డు భవనాల శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ప్రసంగిస్తూ డాక్టర్ అంబేద్కర్ భారతదేశ ఔన్నత్యా నికి కృషిచేసి, రాజ్యాంగవిలువలు కాపాడి, కుల మత భేదాలులేని సమసమాజస్థాపనకు తన జీవితాన్ని అంకితంచేసిన మహోన్నత వ్యక్తి అని శ్లాఘించారు. జి. ప్ర. ప. అధ్యక్షులు శ్రీ దేగా నారసింహారెడ్డి, శాసనసభ్యుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ డి. సి. రోశయ్య, శ్రీ స్వర్ణ వేమయ్య, శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య, తదితరులు ప్రసంగిం చారు. ప్రధానకార్యదర్శి శ్రీ కె. ఓబులేసు వందనసమర్పణచేశారు.

తర్వాత కళాక్షేత్రంలోకూడా సాం ఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మరొక జయంతిసభ జరిగింది. ఈ రెండు సభల లోను కలెక్టర్ శ్రీ కె. రాజు ఒక

ఐ. ఎ. ఎస్. అధికారిగాకాక, దళితప్రజల సంక్షేమం వాంఛించే సామాజిక కార్యక ర్తవలె మాట్లాడారు. తాను ఉన్నతస్థానంలో వుండికూడా, తోటి హరిజనులకు తగినంత

సేవ చేయలేకపోతున్నానన్న ఆవేదన కన్పించిందాయన ప్రసంగంలో!

"అగ్రవర్ణాల దాడుల, అత్యాచారాల నుంచి హరిజనులను రక్షించడానికి ప్రభు త్వాలు పలు చట్టాలు చేస్తున్నాయి. కాని, ఆ చట్టాలు వారినేమాత్రం కాపాడడంలేదు. హరిజనులపై అత్యాచారాలు ఆగడంలేదు. సామాజిక చైతన్యంతోకాని ఈ దాడులు ఆపలేము; ఈచట్టాలు అమలుచేయలేము" అన్నారు శ్రీ కె. రాజు.

నెల్లూరుజిల్లా రైతుమహాసభ

నెల్లూరుజిల్లా 25వ రైతు మహాసభను టౌనహాల్లో 16 తేది రాష్ట్రరైతు సంఘం కార్యదర్శి శ్రీ శివరామరెడ్డి ప్రారంభిం

—తరువ 8వ పేజీలో

మైనింగ్ సంస్థల మోసం- దాడులతో దొరికేదికాదు!

అన్ని వ్యాపారాలలోకి విద్యావ్యాపారం ఉత్త మోత్తమైనదిగా పరిగణించవలసి పోయిన క్రీడలలో, మోసము, దగా, దోపిడీ అనేవి సహజ పరిణామాలే! విద్యను వ్యాపారం చేస్తే, మేధస్సుకు, విద్యా సంస్థలిచ్చే కాగితాలకే గుర్తింపు అన్న వ్యవస్థ. ఆ చిత్తుకాగితాల సంపాదనకు దారుణ తంపరగా విద్యాసంస్థలు వెలియడంలోనూ ఆశ్చర్యంలేదు. విద్యను, విద్యార్థుల పత్రాలను అమ్ముకుని బ్రతకడానికి దళారులకు అనుమతి ఇచ్చిన తర్వాత మోసం జరిగి పోతున్నదని గుండె బాదుకుని ప్రయోజన మేముంది? వ్యాపారమన్న తర్వాత మోసం తప్పదు.

ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను తప్పుడు ప్రకటనలతో మోసగించి, వేలల్లో ఫీజులు గుంజి, చివరికొచ్చేసరికి ఎందుకూ పనికిరాని చిత్తుకాగితాలు వారి చేతుల్లో పెడుతున్నారన్న అనుమానంతో పోలీసు, రెవిన్యూ అధికారులు రెండు విద్యా సంస్థలపై దాడిచేసి సీలువేశారు.

గూడూరులో చాలా సంవత్సరాలనుంచి విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైనింగ్ టెక్నాలజీ అనే సంస్థ నడుస్తుంది; రెండుమూడేళ్ళ క్రితం వెల్లాడులోనూ 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైనింగ్ టెక్నాలజీ' అనే సంస్థ పుట్టుకొచ్చింది. గనులకు సంబంధించిన ఇంజనీరింగు పరీక్షకు హాజరుకావాలంటే స్కూలువిద్యార్హత వుండి, ఏ గనిలోనైనా మూడేళ్ళు పనిచేసి వుండే రాలునట. పెద్దపెద్ద గనులు ఇటువంటి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తుంటాయట. ఈ రెండువిషయాలు తెలుసుకొని, కొందరు వ్యాపారులు ఈ రెండు విద్యా సంస్థలు నెలకొల్పారు. ఈ విద్యా సంస్థల నిర్వాహణలో "చట్టబద్ధమైనమోసమంటూ" ఏమీలేదు. విద్యార్థులను చేర్చుకొనడం, వారికి రూరూ మంత్రింగా మూడు నాలుగు నెలలు క్లాసురూముపాఠాలు 'బోధించడం';

ఆ తర్వాత వివిధ దేశంలోని ఏదో ఒక గనికి తోలేయడం; మూడేళ్ళ తర్వాత పరీక్షకు పోయిరండి రమ్మన్నారా అని పొగడించడం ఈ విద్యా సంస్థల కార్యకలాపం. ఇందుకోసంగా ఫీజు ఒక్కొక్క విద్యార్థి నుంచి 10 వేల నుంచి 16 వేల వరకు దండుకుంటున్నారట. ఒక్కొక్క క్యాంపుకు రెండు వందల మంది లెక్కన, సంవత్సరానికి రెండు క్యాంపులకు ఫీజు

"శిక్షణ" నిష్ప్రయోజనం అంటే సరాసరి 10 వేల లెక్కన ఫీజు అనుకున్నా సంవత్సరం తిరిగే సరికి వెరసి 40 లక్షలు సంపాదిస్తున్నారన్నమాట!

ఇందుకుగాను వీరు పెట్టే పెట్టుబడి కేవలం పత్రికా ప్రకటనలే! ఉత్తరాది రాష్ట్రాల పత్రికలలో వీరు పెద్దపెద్ద ప్రకటనలు చేస్తారు. ఆ ప్రకటనలో ఏరెక్కడా

-కొరవ 12వ పేజీలో

నెల్లూరులో జరిగిన లయన్స్ క్లబ్ జిల్లా సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ గవర్నరు జె. పి. వెంకటేశ్వర్లు; ప్రొఫెసర్ సి.వి.ఎన్.రత్నం, మరొక మాజీ గవర్నర్ ఆర్. కె. వరదనారాయణ, రోడ్లమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ప్రస్తుత గవర్నర్ డాక్టర్ ఎం. నరసింహులు.

గూడూరు గబ్బు వదిలించేవారే లేరా?

నెల్లూరుజిల్లా అన్నిరంగాలలో ప్రాశస్త్యాన్ని సాధించినా గూడూరుటౌన్ మాత్రం అనారోగ్యకర వాతావరణంలో దారుణ దుస్థితిలో వుంటోంది. రోడ్లమీద ఎక్కడ చూచినా గుంటలు, మిట్టలు, చెత్తాచెదారంతో నిండి కనిపిస్తుంటాయి. డ్రైనేజి సౌకర్యం సరిలేనందువల్ల మురికికాల్వలన్నీ దుర్గంధంతో నిండిపోతున్నాయి. చీకటిరాత్రుల్లో వెలగని వీధిదీపాలు వున్న ప్రాంతాలలో ప్రజలపరిస్థితి మరీ దారుణంగావుంటోంది. ఇదిలావుంటే రాత్రిపూట దోమలతో జనులబాధ వర్ణనాతీతంగావుంది. 60వేలకు పైగా జనాభాకల్గిన గూడూరు టౌన్ వాణిజ్య కేంద్రంగాను, మద్రాసు, విజయవాడ నగరాలకు రైల్వే కేంద్రంగాను వుంటున్నా- టౌన్ పురోభివృద్ధిని గురించి పట్టించుకునేనాధుడే లేకపోవడం విచారించదగ్గ విషయం. ఎమిటీ అన్యాయం?

సౌకర్యాలులేని పోలీస్ క్వార్టర్లు

మండలకేంద్రమైన రాపూరు పోలీస్ క్వార్టర్లలో కనీససౌకర్యాలు లేనందువల్ల పోలీసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. తెల్లదొరల పాలనలో నిర్మించిన ఈ క్వార్టర్సుతో ఈనాటివరకు ఆపసక్తమైన మరమ్మతులుకూడా చేయనేలేదు. ఒకగది, ఒకవరండామాత్రమేవున్న ఈ ఇళ్లలో నలుగురు కుటుంబసభ్యులు నివసించాలంటే అతికష్టంగా వుంటుంది. దీనికితోడు డ్రైనేజి వసతికూడాలేదు. ఈ పోలీస్ గృహాలచుట్టూ కరతుమ్మ చెట్లు దట్టంగా కారడవిలా పెరిగివున్నందువల్ల ఈ ప్రదేశం గ్రామస్థులకు మరుగుదొడ్డిగా మారిపోయింది. పారిశుద్ధ్యం లోపంవల్ల దోమలబాధకూడా ఎక్కువగా వుంటోంది.

ఈ పోలీస్‌క్వార్టర్స్ 16 మాత్రమే వున్నందువల్ల, వున్న పోలీసుసిబ్బందికి ఇవి చాలకపోవడంతో కొంతమంది పోలీసులు బాడుగఇళ్ళలో నివసించవలసిన పరిస్థితి ఏర్పడింది. పురాతనమైన, శిధిలావస్థలోవున్న ఈ పోలీస్ క్వార్టర్లను తొలగించి, ప్రస్తుత కనీస అవసరాలకను గుణంగా నూతన క్వార్టర్స్‌ను నిర్మించాలని రాపూరు పోలీస్ సిబ్బంది ప్రభుత్వాన్ని కోరుతూంది.

ముత్తుకూరు ఎ. పి. టి. ఎఫ్. సర్వసభ్య సమావేశం

ముత్తుకూరు ప్రాథమిక పాఠశాలలో ఎ. పి. టి. ఎఫ్. ముత్తుకూరు మండలశాఖ సర్వసభ్య సమావేశం 10 తేది జరిగింది. సభకు శ్రీ పి. పరంధామయ్య అధ్యక్షత వహించారు. కార్యదర్శి నివేదిక ఆమోదించిన అనంతరం 'సమాజం-ఉపాధ్యాయుడు' అనే అంశంపై శ్రీ కె. జాషువా, 'ఉపాధ్యాయ ఉద్యమాలు' అనే అంశంపై శ్రీ సి. వైకుంఠరావు వుపన్యసించారు. శ్రీ షేక్ సలాంసాహెబ్ నిర్వహణలో 1989-90 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎంపిక చేయబడింది. అధ్యక్షుడుగా సి. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడుగా పి. పరంధామయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎన్. టి. లోకసింగ్, కార్యదర్శులుగా టి. బలరామయ్య, ఎస్. మురళీమోహన్; కార్యవర్గ సభ్యులుగా ఎ. శౌరి, టి. దేవదానం, ఎ. వి. శేషయ్య, డి. రత్నం, శ్రీమతి సరోజనమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

జిల్లావార్తలు

సహకార రుణాల చెల్లింపు గడువు పొడిగించలేదు

సహకార రుణాల చెల్లింపు గడువును జూన్‌నెలాఖరువరకుపొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు వచ్చిన వార్త నిజంకాదని జిల్లా కలెక్టరు శ్రీ కె. రాజు తెలిపారు. జూన్‌నెల 30వ తేదిలోగా సహకార రుణాలు చెల్లించిన వారికి వడ్డీ రాయితీ లభించగలదని సూళ్లూరుపేట మండల ప్రె. వ. అధ్యక్షుడు శ్రీ వేనాటి మునిరెడ్డి చేసిన ప్రకటన వాస్తవంకాదని, అటువంటి ఉత్తర్వులు ప్రభుత్వం జారీ

-కొరవ 13వ పేజీలో

కావలి కాలువ పొడిగింపుకు రాయబారం

సోమశిల నుంచి వచ్చే కావలి కాలువను కొండాపురం మండలంలోని ఇప్పుటేరు వరకు పొడిగించాలని, శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు ప్రతిపాదిస్తున్నారు. రోడ్ల మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి కావలికి వచ్చిన సందర్భంగా, 14తేది జరిగిన రైతు సదస్సులో ఈ ప్రతిపాదనను అతిముఖ్య చర్చనీయాంశం చేశారాయన. ముఖ్యమంత్రివద్దకు రైతులందరూ కలిసి రాయబారంవెళ్లాలనికూడా అన్నారు. మాట్లాడిన ఇతర వక్తలందరూ కూడా ఈ ప్రతిపాదనను బలపరిచారు.

-కొరవ 8వ పేజీలో

—కొరకు 7వ పేజీలో

నెల్లూరు నాలుగుపట్టణాలు

విమర్శకుడు

రామనారాయణరెడ్డి

రోడ్లమంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి 21తేదీతదయం నెల్లూరువచ్చారు. 26 తేదీ రాత్రివరకు ఎడతెరిపిలేని కార్యక్రమాలున్నట్లున్నాయి. గతవారం పర్యటనలో ఆయనకు, జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డికి మధ్య విభేదాలు బహిరంగమైనాయి. ఈ పర్యటనలో జనార్దనరెడ్డి వర్గీయులపై యుద్ధప్రకటన చేసినట్లున్నారు. ఆయన అల్లూరు, దగదర్తి పర్యటన బుచ్చి పెద్దలకు కంటగింపైన విషయంగా పరిగణింపబడుతూంది. కర్షక పరిషత్ సీల్లకు కుర్చీలాటోలు - ఎమ్. సి. మాత్రం మంత్రి కొంగుపట్టుకొని వదలడంలేదు. ఆయన కౌగలించుకోవడానికి, ఎదురుకాలితోరన్ని వెళ్ళిపోవడానికిమధ్య ఎడం ఎంత చెప్పండి!

మంత్రిగారి పర్యటనలంటే అప్పుడే ముఖం మొత్తిపోయిందో లేక ఆయనెందుకులే అనుకున్నారో తెలియదుకాని-జిల్లా అధికారులు పత్రికలకు రామనారాయణరెడ్డి పర్యటన కార్యక్రమం పంపడంకూడా మానుకున్నారు. అయ్యా, మంత్రిగారూ, తమరు మెరకవైపుని నవలంబిస్తే నెత్తిన కూర్చుంటారండీ అధికారులు!

తాలు తిక్కి నీ కూరుకుంటారంటాను! దాణికోసవారుల కూరుకుంటే ఆరోగ్యం చెడిపోతుంది! వారికి ప్రకృతి చికిత్స చాలదిది స్వాస్థ్య కేంద్ర తిరగడం!

శ్రీనివాసులురెడ్డిది పోటీ కాంగ్రెసా అని ఎందుకు అంటున్నామంటే-జిల్లాకాంగ్రెస్ గాని, మండల కాంగ్రెస్‌లతోగాని సంబంధం లేకుండా జరుగుతున్న పర్యటన ఇది. పూర్వం తన కార్యక్రమాన్ని శీనయ్య సేవ పేరుతో పత్రికలలో ప్రకటించుకునేవారు; ఇప్పుడు అదిలేదు కాబట్టి "ఆహ్వాన సంఘం" పేరుతో కార్యక్రమాన్ని ప్రకటించుకున్నారు. తాను రాజీవ్ గాంధీ స్థాయిలో వున్నానని జిల్లాప్రజలందరికీ తెలియడానికి కాబోలు పర్యటన కార్యక్రమం ప్రకటనలో ప్రధాని ప్రక్కన తనున్న బొమ్మను కూడా ప్రకటించుకున్నారు. శీనయ్య దగ్గర ఒక సుగుణం వుంది. అనుకూలత, ప్రతికూలత లేగాని మధ్యే మార్గం వుండదు; చేస్తే భజన, లేకుంటే ధ్వంసం! అది ఆయన స్వభావం!

తనసభల్లో తాను రాజీవ్‌గాంధీకి అతిథి యొజ్ఞని ప్రకటించుకుంటున్నారు. పార్లమెంటుకు పోటీచేయమంటే చేస్తాడట; లేదా తనసభలో మూర్ఖుందో మార్పుందో నటనవివరణ లేకుండా పార్టీ ప్రతాకనీ జీవితాన్ని ధస్తూ చేసుకోవున్నా చేసుకుంటారట. వీరు కోవ వాళ్ళల్లో కాకుండా, క్రియారూపంలో ఈ ఒత్తిడి ప్రతిబింబిస్తే, శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ ప్రవేశం జిల్లాలో, ముఖ్యంగా గూడూరు డివిజనులో కాంగ్రెస్‌కు బలంగానే వుంటుంది. కాని ప్రత్యేక కాంగ్రెస్‌ను స్థాపించి తిల్లిలవల్లో తన 'సేవ' ను వలిసం చేసిన వ్యక్తి; టి. కాంగ్రెస్ వాదులకుగాని సంబంధంలేకుండా, తన పాత తెలుగు అనుచరులతో పర్యటిస్తున్న మనిషి, రేపు మాత్రం ఇదే విధంగా లేకాగావోదని, పోటీకాంగ్రెస్‌గా వ్యవహరించదనేనమ్మకం ఏముంది? ద్వేషాసూయలతో అంటున్న మాటకాదిది; గతానుభవంతో వెలిబుస్తున్న భయసందేహాలు!

శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్‌లో చేరినందువల్ల జిల్లాలోని కాంగ్రెస్‌వాదులలో మార్పు లేమైనా వుంటాయా? ఇప్పటివరకు చెప్పలేదరలేదు; పాతవారు అట్లనే వున్నారు; శ్రీనివాసులురెడ్డి వైపుకు పోలేదు. ఇప్పుడు జరుగుతున్న పర్యటనలోకూడా స్థానిక కాంగ్రెస్‌వాదుల పాత్ర, సహకారాలు ప్రత్యక్షంగా వున్నట్లు వినబడటంలేదు. ఎమ్. ఎస్. యు. ఐ. విజయకుమార్ రెడ్డి ఒక్కడు శీనయ్య సీదకు పోయారు; యూత్‌కాంగ్రెసీయులలో కలకలం వుంది. రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ

—కొరవ 8వ పేజీలో

శ్రీనివాసులురెడ్డి కోవూరు పర్యటన

కాంగ్రెస్ ప్రవేశం తర్వాత మొట్ట మొదటగా శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కోవూరుతాలూకా పర్యటన చేసుకున్నారు. 17 తేది ప్రారంభమైన ఆయన పర్యటన 24 తేది వరకు నాలుగు మండలాల్లో మొత్తం 69 గ్రామాలకు విస్తరించింది. రోజుకు ఆయన ఏడెనిమిది గ్రామాలకు పైగా తొంగిచూస్తున్నారన్నమాట. తిరిగే

పచ్చ తుపాకులు

(మొదటి పేజీ కొరవ)

రామని, నక్సలైట్ల దాడులనుంచి గ్రామీణులు ఆత్మరక్షణ చేసుకునే వీలు కల్గుతుందని ఎన్టీఆర్ చెపున్నప్పటికీ, ఈ పథకం వల్ల రాష్ట్రంలో గ్రామీణ వాతావరణంలోని శాంతి విచ్ఛిన్నమైపోయే ప్రమాదం కన్పిస్తున్నది. ఎప్పుడైతే గ్రామంలో ఒకవర్గానికి ప్రత్యేకంగాచూసి; వారికి ఆ ప్రాంతాలలోని అధికారులపై అజమాయిషీని, ఆయుధాలను అందిస్తే, అది గ్రామంలో ఒకవర్గం పెత్తనాన్ని ప్రోత్సహించినట్లవుతుంది. తత్ఫలితంగా గ్రామాలు మరింత అరాచకమయమయ్యే ప్రమాదముంది. ఇంకొకప్రక్క నక్సలైట్ల ఆయుధ సంపత్తి పెరిగితే జరిగే విధ్వంసం గురించి చెప్పనే అవసరంలేదు. ఇప్పటికే ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన కొన్ని మండలాలలో రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలేదు. నక్సలైట్లు చెప్పిందే శాసనంగా అమలు జరుగుతున్నాయి. ఇప్పుడీ పిచ్చిపనిచేస్తే రాష్ట్రమంతా ఆ విధ్వంసపు మంటలు వ్యాపిస్తాయి.

అందరూ కాదన్నపని చేయడం, అదే వేదమనడం ఎన్టీఆర్ నైజం. ఈ విషయంలోనూ ఆయన పట్టుదలనే పూనుతాడేమోనని అందరి భయం. పరిపాలన పిచ్చివాడిచేతిలోని రాయిగా మారిపోయింది. ★



ఇటీవల నెల్లూరులో జరిగిన మహిళా పొదుపు దినోత్సవంలో ప్రసంగిస్తున్న జిల్లా సేవింగ్స్ ఆఫీసర్ రాజ్ బాబు, జిల్లా ట్రెజరి ఆఫీసరు సి. ఎ. కమలం, డిసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.హెచ్. రాజరత్నం, డి పి ఆర్ ఓ వై వి రత్నం, సేవింగ్స్ స్పెషల్ ఆఫీసరు మాపూరు శ్రీరాం.

నెల్లూరు ముచ్చట్లు

(8 వ పేజీ తరువ)

సుధీర్ కుమార్ శివయ్యచెప్పినవారికే జిల్లా యూత్ కాంగ్రెస్‌ను అప్పగించబోతారు కాబట్టి, దానికోసం కొందరు యువకులు పూగిసలాడుతున్నట్లున్నారు. అంతేనప్పు, శ్రీనివాసులురెడ్డి ప్రవేశంవల్ల సంభవించిన మార్పులు తీసివేతలు ఏమీలేవు!

దేగా వివరణ

రోడ్లమంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డికి తనకు మధ్య విభేదాలేమీ లేవని జి.ప్రి.పి. చైర్మెన్ శ్రీ దేగా నారసింహ రెడ్డి ఒక పత్రికా ప్రకటన పంపారు. పత్రికలలో వచ్చిన వార్తలు అసత్యమంటాడాయన. ఈ పత్రికా ప్రకటన క్రింద కనీసం సంతకంయినా లేదు. దాన్ని బట్టే అర్థమవుతుంది. ఆయన ఈ ఖండనను ఎంత అర్ధమనస్సుతో ఇచ్చింది.

దేగా నారసింహారెడ్డి గారికి, ఆనం కుటుంబీకులకు మధ్య వైరం ఈనాటిది కాదు. రామనారాయణరెడ్డి రాజకీయాలలో రాకముందు నుంచి ఆ ఇంటిపేరు గల వారి ఇంటిపై దాడిచేశారు. ఎమ్మెల్యేగా రామనారాయణరెడ్డి కొద్దిగా తగ్గి జి.ప్రి.ప. చైర్మెన్ దర్శనం చేసుకునేవారు కాని, ఈయనె స్వయంగా ఆ ఇంటి గడప తొక్కినట్లు మనం వినలేదు. ఆ శత్రుత్వ భావం ఇప్పటికి కావసాగడంలో ఆశ్చర్యమేమీకాదు; అది దాచిపెట్టదగింది, దాచితే దాగేదీకాదు.

అయితే వచ్చిన చిక్కల్లా ఎక్కడంటే- నారసింహారెడ్డిగారు మంత్రికి వ్యతిరేకంగా కొందరు మండలాధ్యక్షులను పురికొల్పి తన కార్యక్రమాలు జరిపించుకున్నారు. సహజంగానే ఆ మండలాధ్యక్షులకు ఇప్పుడు మంత్రి దగ్గర చనువు వుండదు. రేపు 25 తేది సాయంత్రం ఆయన లండన్‌కు విమానమెక్కుతున్నారు. రెండు మూడు నెలలకుపైగా విదేశీ విహారయాత్ర జరుపుతారు. ఆయన్ను నమ్ముకుని మంత్రికి దూరమైన వారిగతి ఈ మూడు నెలలూ దుర్గతే! విదేశీయానం పికోక్కలుగా కాటోలు - నారసింహారెడ్డిగారు 28 తేది నర్సాపూర్యాం జి. ప్రి. ప. కార్యాలయంలో ఒక విందు ఏర్పాటు చేశారు.

[illegible] డిగా అనుకుంటాను మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి [illegible] ఏర్పాటుచేశారు.

[illegible]

మునిసిపల్ బడ్జెట్

నెల్లూరు మునిసిపాలిటి కొత్త బడ్జెట్‌ను 20 తేది జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టారు. వివరాలు పైవారం ప్రచురిస్తాము.

వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

మూలాపేట వేణుగోపాలస్వామి దేవాలయం తిరునాళ్ళ రంగరంగ వైభవంగా జరుగుతుంది. రాజకీయంగా చేసేపనేమీ లేనందువల్లకాబోలు, ఆనం వివేకానంద రెడ్డి వైభవకార్యక్రమంలో నిమగ్నమై పోయాడు. ధర్మకర్తలమండలి అధ్యక్షుడు తుమ్మలం సుబ్బారెడ్డికి కొత్తమోజు! ఒకనాటి రంగడి తిరునాళ్ళను స్ఫురింపజేసే టంత జనంతో, వేణుఖప్పుపెట్టి వేణుగోపాలుణ్ని దడలాడించేస్తున్నారు దినపత్రికలు పోటీపడి ప్రతిరోజూ ఫోటోలు ప్రచురించి ప్రచారమివ్వడం వల్లకాబోలు. జనంతో మూలాపేట ఇరుకై పోతున్నది

సాయిబాబామందిరంలో లక్షతులసీ పూజ

నెల్లూరు సాయిబాబా మందిరంలో శ్రీరామనవమినుంచి ఆరురోజులపాటు లక్షతులసీపూజ జరిపారు, రోజుకు 100 మంది దంపతుల లెక్కన ఈ పూజలో పాల్గొన్నారు. చివరి రోజు అర్ధరాత్రి వరకు అర్చనలు జరిగాయి. రెండువేల మందికి అన్నదానం చేశారు

బాబు ఎలక్ట్రికల్స్ రమేష్‌బాబు తన వ్యాపారంమాదిరే, మందిరాన్ని కూడా దిన దినాభివృద్ధికి తెస్తున్నారు. మందిరమంతా పాలరాళ్ళు పరుస్తున్నారు. [illegible]లోని సంపన్నులందరినీ ఒప్పించి వేలు, లక్షల్లో విరాళాలు ప్రోగుచేసి రంగరంగవైభవంగా అలంకరింపజేస్తున్నారు. బాబు వంటి భక్తుణ్ని పొందిన సాయిబాబా దాలా అదృష్టవంతుడంతే!

పరిశ్రమలకు శిక్షణ

పరిశ్రమలు స్థాపించాలనే ఉత్సాహం కలిగిన యువతీ యువకులకు నెల్లూరు జూనియర్ ఛాంబర్ సంస్థ, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి, సాంకేతిక సంప్రదింపుల సంస్థలకలసి ఒక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నాయి. మే 8 నుండి 17 తేదివరకు శిక్షణవుంటుంది. సైన్స్, ఇంజనీరింగ్ పట్టభద్రులు, డిప్లొమాహోల్డర్లు దీనికి అర్హులు. వివరాలకు శ్రీ కె. ఎల్. నారాయణ, జూనియర్ ఛాంబర్ అధ్యక్షుడు, కాపువీధి అన్నా [illegible]లో సంప్రదించండి!

రోటరీక్లబ్ సభ

నెల్లూరు రోటరీక్లబ్ [illegible] [illegible] 18 తేది రంగనాయకులపేట [illegible] [illegible] రోటరీ గవర్నర్ శ్రీ జె. వి. రెడ్డి ప్రారంభించారు. 70 మంది విద్యార్థులు [illegible] [illegible] [illegible] వృత్తివిద్యను [illegible] [illegible] విద్యార్థులకు ఒక [illegible] 6వ పేజీలో

శ్రీ కామాక్షితాయి దేవ్యైనమః

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం

జన్నవాడ - బుచ్చిరెడ్డిపాలెం మండలం - నెల్లూరు జిల్లా.

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలము, జన్నవాడ క్షేత్రమున వెంచేసియున్న శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానమున 25-5-89 తేది నుండి 4-6-89 తేది వరకు జరుగనున్న బ్రహ్మోత్సవములో ఈ క్రింద ఉదహరించిన పనులు చేయుటకు మరియు యీ క్రింది సామానులు సప్లయి చేయుటకు టెండర్లు పిలవడమైనది.

1) దేవస్థానము భవనములు మరియు ఇతరగృహములకు వెల్ల వేయుట. 2) డ్రామా స్టేజి కట్టుట, 3) డ్రామాస్టేజివద్ద జనరేటరు, మైకుసెట్టు ఏర్పాటు మరియు కళ్యాణమురోజు కళ్యాణమువద్ద మైకుసెట్టు ఏర్పాటుచేయుట, 4) విద్యుద్దీపాలంకరణ, 5) గ్యాసులైట్లు సప్లయి చేయుట, 6) తెప్ప కట్టుట. 7) [illegible] పందా, 8) షామియానా పందిళ్ళు (కళ్యాణమురోజు అనగా తే 3-6-89 ది) 9) బ్రహ్మోత్సవములందు వాహనములకు కావలసిన ప్రొవిజన్లు సప్లయిచేయుట, 10) వంటపాత్రలు, బల్లలు, కుర్చీలు వగయిరాలు సప్లయిచేయుట, 11) దేవస్థానమునకు (వెలుపలభాగము) స్నో సెమ్ ఐవరీ పెయింటుచేయుట, 12. రథం తిరిగేరోడ్డు మైనరుబిల్లు మరియు [illegible] మన్ను, గ్రావెలుతోలి చదును పరచుట.

ప్రతి టెండరుదారు రూ 500/- లు ధరావత్తు చెల్లించి దేవస్థానము రశీదుతోపాటు వారివారి టెండర్లు ఒక్కొక్కపని ఏర్పాటు నిమిత్తము 8-5-89 తేది సాయంత్రం 4 గంటలకు దేవస్థాన కార్యనిర్వహణాధికారిగారికి దాఖలు చేయవలెను. టెండర్లు అదేరోజు సాయంకాలం 6 గంటలకు టెండరుదార్ల లేక వారి ఏజెంట్ల సమక్షమున తెరవబడి, [illegible] [illegible] ప్రకటించబడును.

టెండరుదారులు పనులవివరము దేవస్థానము కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించి తెలిసికొనవలెను.

ఎం. సుబ్బరామయ్య
కార్యనిర్వహణాధికారి

సంతనూతలపాడు సబార్డినేటు జడ్జి కోర్టులో

E P No. 88/85

O. S. No. 9/73

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సంతనూతలపాడు -డి. హో.

Vs.

పోలూరి చిన్నగుర్రెడ్డి -జె.డి.ఆర్.

వేలం ప్రకటన

ప్రతివాది జె డి ఆర్ యొక్క షెడ్యూలు ఆస్తిని పైకోర్టువారి వల్ల పైకోర్టు ఎదుట 12-6-89 తేది ఉ॥ 10-30 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు వేలం వేయబడును. సవాలుదారులు కోర్టుకు హాజరై సవాలులో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

కర్నూలు జిల్లా సంతనూతల సబ్ డి॥ పుసులూరు గ్రామంలోని జె డి ఆర్ స్థిరాస్తుల వివరము.

1) స. నం. 416 పైకి యం 1.22 ట్లు లేక 0.494 హె ఆమీనా విలువ రు. 9760/-
2) స. నం. 415 పైకి యం 0.61 ట్లులేక 0.247 హె ఆమీనా విలువ రు. 4880/-
3) స. నం. 415 పైకి యం 0.16 ట్లులేక 0.061 హె ఆమీనా విలువ రు. 1280/-
4) స. నం. 414 పైకి యం 1.74 ట్లులేక 0.704 హె ఆమీనా విలువ రు. 13920/-

పై నెంబర్లకు ఒకే చెక్కుబంది: తూ: మేడం చిన్నరామన్న భూమి, ప: దాసరి రామగోపాలరెడ్డి భూమి, ఉ: యం. పామలేటి పామలమ్మ భూములు ద: బ్రాహ్మణపల్లి పొలిమేర.

షరా:- ఇ సి లో తగాదాలు

1) ఇ సి లోని 1-7-78 తేది ప్రతివాది పుసులూరు సహకార సంఘంవారికి వుంచిన ఆయకం.

2) 9-7-82 తేది తొగర్చేడు గ్రామ సహకార సంఘమునకు వుంచిన ఆయకం.

సదరు రెండు ఆయకములు దావా ప్రిలిమినరీ డిక్రీ తర్వాత వ్రాయబడినవి కావున బాధించదు.

వేలం వాయిదా 12-6-89

-ఇసుకపల్లి గురుమూర్తయ్య
డి.హో. అడ్వకేటు

In the Court of the 1st Addl. Dist Munsiff Nellore

O. S. No. 374/88

Between:-

Canara Bank, Nellore Rep, by its Senior Manager
-Plaintiff

and

1) Maddineni Venkateswarulu, and another
-Defendents

To,
1. Maddineni Venkateswarulu,
S/o. Kotamanaidu
South Amalur (V & P)
ఇందుకూరుపేట మండలం
నెల్లూరు 524 002

దావా నోటీసు

పై నంబరు దావాలో 1వ ప్రతివాది నోటీసు నిమిత్తం 28-4-89 తేది వాయిదా వేసియున్నది. పై తేదిన మీరుగాని, మీ తరపున వకీలుగాని పై కోర్టులో ఉదయం 10-30 గంటకు హాజరై ఆక్షేపణవున్న యెడల తెలుపుకొనవచ్చును. లేని యెడల సదరు కేసును మీ పరోక్షమున తీర్మానించబడును.

-G. Ravindra Reddy
Advocate for Plaintiff

నెల్లూరు 1వ అ॥ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 608 of 88

ఇండియన్ బ్యాంక్ రెప్రిజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజరు, నెల్లూరు -వాది

ఎదిరి

కె. లలితమ్మ W/O. కె. వీర్రయ్య ఫతేఖాన్‌పేట, నెల్లూరు -ప్రతివాది

వాదికిరావలసిన బాకీ రు.5,687-15లు రాబట్టుకొనుటకు దావా నోటీసు 9-6-89 తేదికి గాను ప్రతివాది పై కోర్టులో ఉ॥ 10-30 గం॥కు స్వయముగాగాని లేక ప్లీడరు ద్వారాగాని హాజరయి ఆక్షేపణలను తెలుపుకొనవలసినదిగా సమన్సు. లేని ఎడల సదరు విషయము ప్రతివాది పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

-ఎస్. వెంకటసుబ్బారెడ్డి, వాదివకీలు

నెల్లూరు 1-వ॥ అ॥ డి॥ ము॥ కోర్టులో

O.S. No. 214 of 1988

ఇండియన్ బ్యాంక్ రెప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజరు, నెల్లూరు —వాది

ఎదిరి

మపూరు సుజాత W/O రామిరెడ్డి
51/772, H.K. Babu Nagar
Masid Bilal Street, Nellore
—ప్రతివాది

వాదికి రావలసినబాకీ రూ॥ 5,462-10 రాబట్టుటకు దావా నోటీసు 5-6-89 తేదికి గాను ప్రతివాది పై కోర్టులో ఉదయము 10-30 గంటలకు స్వయముగా గాని లేక ప్లీడరుద్వారాగాని హాజరయి ఆక్షేపణలను తెలుపుకొనవలసినదిగాసమన్సు లేని ఎడల సదరు విషయము ప్రతివాది పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

-యస్. వెంకటసుబ్బారెడ్డి, వాదివకీలు

నెల్లూరు సబార్డినేట్ జడ్జి కోర్టులో

I. A. No. 160/88

O. S. No. 127/85

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెల్లూరు పిటిషనరు/వాది

Vs.

ఎ. వి. రమణమ్మ వగైరాలు
-రెస్పాండెంట్/ప్రతివాదులు

నోటీసు

5. తదియాల సులోచనమ్మ
W/O. కోటేశ్వరరావు
వేమురువారిపేట, నెల్లూరు

ఈ నంబరు దావాలో విన్ను 5 [illegible] ప్రతివాదిగా చేర్చుటకు వాది పిటీషను దాఖలు చేసుకున్న పిటీషను మీద మీకు నోటీసుకుగాను 26-6-89 తేది వాయిదా వేయబడియున్నది. కనుక మీరుగాని [illegible] పరుల ద్వారాగాని ఉ॥ 10-30 గం॥కు కోర్టుకు హాజరై తెల్పుకొనని [illegible] మీ పరోక్షమున పిటీషను తీర్మానించబడును.

-నర్సింపల్లి మల్లికార్జునరావు
పిటీషనరు అడ్వకేటు

హెచ్చరిక

[illegible]

చంద్రికా బీడీ కంపెనీ

నంద్యాల సబార్డినేటు జడ్జికోర్టులో

E. P. No. 64/88

O. S. No. 20/88

[illegible]

12-6-89 తేదిన ఉ. 10-30 గం.నుండి సాయంకాలం 5 గంటల లోపల బహిరంగ ముగ వేలం వేయుదురు. కావున సవాలు దార్లు ఎవరైనను వచ్చి సదరు సవాలులో పాల్గొనవచ్చును.

-: షెడ్యూలు:-

[illegible]

1) సర్వే నెం. 285 పైకి 0.16 సెంట్లు [illegible] 0.064 [illegible]

డి.హెచ్.ఆర్. విలువ: రు 1000-00 లు.
అమీనా విలువ: రు. 640-00 లు.

2) సర్వే నెం. 286 పైకి 2.56 సెంట్లు [illegible] 1.081 హెక్టార్లు.

డి.హెచ్.ఆర్. విలువ రు. 1000-00 లు.
అమీనా విలువ: రు. 10,200-00 లు.

3) సర్వే నెం. 289 పైకి 0.77 సెంట్లు [illegible] 0.31 హెక్టార్లు [illegible]

డి.హెచ్.ఆర్ విలువ రు. 1000-00 లు.
అమీనా విలువ: రు. 8000-00 లు.

NB: E C - NIII.

[illegible]

ప్రకటన

[illegible] 121/88 [illegible] 230/88 [illegible] 17/808 [illegible]

[illegible]
16.4.89

నెల్లూరుముచ్చట్లు

(6వ పేజీ కొరవ)

[illegible]

ట్రాఫిక్ లైట్లు ఇంత వెలగవా?

[illegible]

నిర్బాధ్యపు ఉద్యోగి!

[illegible] 19 తేది ఉదయం 11-30 గంటప్పుడు [illegible] (66) 12 తేది [illegible]

ఘోరమైన ప్రమాదం

[illegible] 19 తేది [illegible]

చార్లీచాప్లిన్ శతజయంతి

[illegible] 45 [illegible] 16 తేది [illegible]

మరణాలు

[illegible]

(67) [illegible] 11 తేది [illegible]

నీటిమట్టం

[illegible]	(17-4-89)
1.18 [illegible] (244.20 [illegible])	
[illegible] 120 [illegible]	
21.4.89 తేది	
[illegible]	16.67 [illegible]
నెల్లూరు [illegible]	12.66 [illegible]

నెల్లూరు బజారు

[illegible] (పాతవి) [illegible]	2600.00
,, (క్రొత్తవి)	1900.00
[illegible] 20 (క్రొత్తవి)	1760.00
[illegible]	
(పాతవి) (70 కి)	360.00
,, (క్రొత్తవి) ,,	240.00
బంగారు [illegible] (8 గ్రా.)	2400.00
వెండి 10 గ్రా.	68.00

*

పెద్దకర్మ

నా భార్య

బొద్దులూరు కోటేశ్వరమ్మ

తే 15-4-1989 ది స్వర్గస్తురాలైనది. ఆమె పెద్దకర్మ 27-4-89 తేది మద్రాసులో మా స్వగృహమునందు జరుగును. బంధుమిత్రులు తెలియగోరుచున్నాము.

బొద్దులూరు వెంకటరత్నంనాయుడు

7, [illegible], టి. నగర్, మద్రాసు

దినెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంక్

బంగారు వేలం ప్రకటన

(6 వ పేజీ తరువాయి)

29) 40/9977 యం కె పారూక్ (s/o ఎం ఎస్ పారూక్)
18-549 బారాదారివీధి, నెల్లూరు 17.100

30) 40/9978 ఆర్ కాంతమ్మ (w/o ఆర్ పున్నయ్య)
7, శ్రీరంగరాజపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు 17.00

31) 40/9981 టి వి రమణయ్య (s/o వెంకటేశయ్య)
20-93 ఎ బాలాజీనగర్, నెల్లూరు 19.900

32) 40/9989 ఆములూరు కోదండరామయ్య (s/o వి రామసుబ్బయ్య)
19-కొండాయపాళెంగేట్, నెల్లూరు 18.100

33) 40/10018 వి రుక్మిణమ్మ (w/o వి సుబ్బరామయ్య) 6-45-17
పప్పులవీధి, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు 40.000

34) 40/10037 యల తులశమ్మ (w/o యల సుబ్బరాయులు)
24-224 రాజాగారివీధి, మూలాపేట, నెల్లూరు 10.350

35) 40/10086 షేక్ సుల్తాన్‌బాషా (s/o షేక్ కాలేషా)
20-35 కోటమిట్ట, మెక్లిన్స్‌రోడ్, నెల్లూరు 16.500

36) 40/10042 అంగలకుర్తి లక్ష్మి (w/o కోటయ్య)
5-100 ఎ కె నగర్, దర్గామిట్ట, నెల్లూరు 10.800

37) 40/10066 పాలవల్లి క్రిష్ణమూర్తి (s/o నాగభూషణం)
20-54 మూలాపేట, నెల్లూరు 21.200

38) 40/10070 పింగంపల్లి సుబ్రహ్మణ్యం (s/o నరసింహయ్య)
22-58 కె 2, ఎ సి నగర్, నెల్లూరు 38.000

39) 40/10078 నెల్లూరు తులశమ్మ (w/o ఎల సుబ్బరాయులు)
రాజాగారివీధి, నెల్లూరు 10.650

40) 40/10095 పి పుష్పవతి (w/o కోటేశ్వరరావు)
19 రవీంద్రనగర్, నెల్లూరు 44.900

41) 40/10096 పాకాల గోపాలయ్య (s/o బలరామయ్య)
24-16-14-4 సావిత్రినగర్. నిప్పోఫ్యాక్టరీఎదుట
దర్గామిట్ట, నెల్లూరు 16.900

42) 40/10097 కందాల రాధాకృష్ణ (s/o నరసయ్య)
3-337 పీవర్స్‌కాలని, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు 49.100

43) 40/10099 పసగాడి నాగరాజ (s/o గురువయ్య)
24-31 కోదండరామపురం, నెల్లూరు 23.550

44) 40/10105 బి సత్యనారాయణ (s/o బి వెంకయ్య)
2/77-1 నవాబ్‌పేట, నెల్లూరు 12.800

45) 40/10110 మద్దాలి వెంకురెడ్డి (s/o ఎం రామిరెడ్డి)
11-32-34 బిర్ పి కాలని, నెల్లూరు 20.300

46) 40/10125 కప్పు సుబ్రహ్మణ్యం (s/o సుబ్రహ్మణ్యం)
21/90 బి 1, బాలాజీనగర్, నెల్లూరు 8.050

47) 40/10134 పి హర్షవర్ధన (s/o నాగయ్య)
23-1286, కోరకనగర్, నెల్లూరు 20.900

48) 40/10142 షేక్ మస్తాన్‌సాహెబ్ (s/o మస్తాన్ సాహెబ్)
4-395-2, రామలింగాపురం నవాబ్‌పేట, నెల్లూరు 15.250

49) 40/10145 కామినేని చంద్రశేఖర్ (s/o శేషయ్య) 25/15,
లక్ష్మీనరసింహపురం, దర్గామిట్ట, నెల్లూరు 51.150

50) 40/10150 రామిరెడ్డి ఆదిశేషమ్మ (w/o కె ఆర్ బాబు)
12-377 (బి ఇ డి ట్రైనింగ్ కాలేజివద్ద)
సంతపేట, నెల్లూరు 36.000

51) 41/10167 వెదురూరు జయరామయ్య (s/o రామానాయుడు)
28/278, పొదలకూరురోడ్డు, మూలాపేట,
నెల్లూరు 18.400

52) 41/10173 తుమ్మలకుంట జోసెఫ్‌మోజెస్ (s/o కె జేమ్స్)
24/1, రామిరెడ్డిపేట, నెల్లూరు 7.550

53) 41/10176 పసుపులేటి విశ్వనాథ్ (s/o గురవయ్య)
4/298 నవాబ్‌పేట, నెల్లూరు 6.550

54) 41/10183 భట్టారం రామమూర్తి (s/o వెంకటరమణయ్య)
16/16/79, బృందావనం, నెల్లూరు 19.850

55) 41/10207 మంచు రఘురామయ్య (s/o వెంకయ్య)
16/44, బృందావనం, నెల్లూరు 23.100

56) 41/10234 చక్కపోగు జయశీలమ్మ (w/o జేమ్స్)
24-1 మూలాపేట, నెల్లూరు 7.350

57) 41/10248 కుంభకోటి మంగమ్మ (w/o ప్రభాకర్)
7-59, రంగనాయకులపేట, నెల్లూరు 62.000

58) 41/10254 తీటుకూరు భాగ్యమ్మ (w/o సుబ్బారావు) 3-709-40
శెట్టిగుంటరోడ్డు, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు 39.600

59) 41/10271 చీమకుర్తి వెంకురెడ్డి (s/o వెంకటసుబ్బారెడ్డి) 24-195,
యానాదికాలనీదగ్గర, సరస్వతినగర్, నెల్లూరు 18.050

60) 41/10276 ఒంటే నరసింహ (s/o సి. హెచ్. వెంకయ్య)
8/1-340/10 నవాబుపేట, నెల్లూరు 16.800

61) 41/10291 సి. హెచ్. సుబ్రహ్మణ్యం (s/o సుబ్బయ్య)
20-78 రాజాగారివీధి, మూలాపేట, నెల్లూరు 31.100

62) 41/10294 పెర్లపల్లి రమణారెడ్డి (s/o గోపాల్‌రెడ్డి)
6-21-26 ఎ మసీదువీధి, బాలాజీనగర్, నెల్లూరు 35.200

63) 41/10296 నెట్టంబాకు శ్రీనివాసులు (s/o చలమయ్య)
24-1397-3 మూలాపేట, నెల్లూరు 33.900

64) 41/10300 కాడమంచి రమణయ్య (s/o మస్తానయ్య)
18-259, ముత్తరాజువారివీధి, నెల్లూరు 48.500

65) 41/10306 పి. కృష్ణమూర్తి (s/o నాగభూషణం)
20-54 మూలాపేట, రాజాగారివీధి, నెల్లూరు 7.800

66) 41/10307 కె. సుబ్బారెడ్డి (s/o దశరథరామిరెడ్డి)
11/268, బ్రాహ్మణవీధి, సంతపేట, నెల్లూరు 28.700

67) 41/10310 కప్పు సుబ్రహ్మణ్యం, (s/o సుబ్రహ్మణ్యం)
20-90 బి-1, బాలాజీనగర్, నెల్లూరు 18.700

68) 41/10316 జి. వెంకటేశ్వర్లు (s/o ఎరికలయ్య)
3-42, నవాబ్‌పేట, నెల్లూరు 5.600

69) 41/10319 ఆది మునెమ్మ (w/o చిన్నయ్య) 9-2684,
పల్లిపాలెం, నవాబుపేట, నెల్లూరు 17.500

70) 41/10323 అరవ అక్కమ్మ (w/o నరసయ్య) 4-36
హరిజనపాళెం, నవాబుపేట, నెల్లూరు 19.300

71) 41/10324 యం. జి. ప్రసూన (w/o రమణయ్య)
నూక మిలిటరీకాలనీ, దర్గామిట్ట
నియర్ నిప్పోఫ్యాక్టరీ, నెల్లూరు 11.530

72) 41/10328 శెట్టి వెంకారెడ్డి (s/o రమణారెడ్డి)
16/988/ఎ వెంకట్రామాపురం, నెల్లూరు 43.050

73) 41/10329 పాలవాలి నాగరాజారావు (s/o హనుమంతరావు)
20/602 బ్రాహ్మణవీధి, మూలాపేట, నెల్లూరు 32.300

74) 41/10333 అరణి అలిమ్మ (w/o రామమోహనరావు)
9/258, కపాడిపాళెం, నెల్లూరు 16.680

75) 41/10354 పసుపులేటి జయలక్ష్మమ్మ (w/o భాస్కరరావు)
17-331, రావిలవీధి, నెల్లూరు 14.100

76) 41/10356 పి. సుధాకరరెడ్డి (s/o క్రిష్ణారెడ్డి)
23-278, మూలాపేట, నెల్లూరు 32.350

77) 41/10361 బది రమణమ్మ (w/o రమణారెడ్డి)
17-193, కరణాలవీధి, నెల్లూరు 61.600

78) 41/10368 లీపినాపి క్రిష్ణయ్య (s/o వెంకటరత్నం)
24-రెంచుర్తివారితోట, మూలాపేట, నెల్లూరు 13.250

ముఖ్య గమనిక : వేలం షరతులు, వేలం వేయునపుడు మావలన తెలుసుకొనవచ్చును. ఏకారణము లేకుండా వేలాన్ని రద్దుచేయుటకు/వాయిదా వేయుటకు బ్యాంకువారికి అధికారము కలదు. వేలం విషయంలో బ్యాంకుదే తుది నిర్ణయము.

యస్. వెంకటేశ్వర్లు
కార్యదర్శి

ఇల్లు బాడుగకు

నెల్లూరు వి. ఆర్. కాలేజి సెంటర్, మెయిన్‌రోడ్డులో [illegible] బిల్డింగ్. ఆఫీసు గోడౌన్, ఇన్‌స్టిట్యూట్స్, కోచింగ్ సెంటర్లకు పనికివచ్చును.

—వివరములకు—

అదేఇంట్లో సంప్రదించండి.

V. C. R; V. C. P; T.V.
సర్వీసుచేయబడును
Ring 7959
ఎలక్ట్రానిక్స్ & ఎలక్ట్రానిక్స్
సి. ఎస్. సి. కాంప్లెక్స్,
opp. టవర్‌క్లాక్,
వి. ఆర్. సి. సెంటర్
నెల్లూరు-3

మాదరాజు గూడూరు గ్రామపంచాయితీ

ప్రకటన

నెల్లూరు రూరల్ మండలం మాదరాజు గూడూరు పంచాయితీ యేరియాలోయుండు కొన్న బందెలదొడ్డి లో 1-4-89 తేది మధ్యాహ్నము 3 గంటకు పూండ్ల గోపాల రెడ్డి అను అతను ఆవులు 5 పెయ్యలు 6 దూడలు 11 పశువులను దొడ్డిలో తోలి యున్నారు. సదరు పశువులకు కుడితొడ మీద అడ్డ వాతలు వేసియున్నవి. సదరు పశువులను స్వంతదారులు తోలుకొని పోకయున్న గవర్నమెంటు అధికారిద్వారా పంచాయతీ బందెలదొడ్డి వద్ద 26-4-89 తేది సా॥ 4 గంటకు వేలము వేయబడును. గాన ఇందుమూలముగా తెలియపరచడ మైనది.

ఎ. వెంకటేశ్వరరెడ్డి
సర్పంచ్

చాకలి కాంట్రాక్టర్ కావలెను

మా ఆసుపత్రికి సంబంధించిన బట్టలు ఉతుకుటకు కాంట్రాక్టర్ కావలెను. వెంటనే దరఖాస్తులు పంపండి.

మేరియన్ ఐ. బేర్ M.D.
మెడికల్ సూపరింటెండెంట్
బాప్టిస్ట్ క్రిస్టియన్ ఆసుపత్రి,
రైల్వేఫీడర్స్ రోడ్-నెల్లూరు

అమ్మబడును

నెల్లూరు Z.P. కాలనీలో, యం యం రాఫిపాడి షావు పక్కవీధిలో, 33 1/3 అంకణముల స్థలములో ముమారు, 13 అం॥ కట్టుబడిగల క్రింది భాగము, 8 అం॥ కట్టుబడిగల పైభాగముగల ఇల్లు అమ్మబడును

పి. వి. రాఘవాచార్యులు
11-4-1, 'అపూర్వ' Z.P. కాలనీ,
నెల్లూరు-4

శ్రీసాయి ఆటోజెరాక్స్

(కంప్యూటరైజ్డ్),
సాయిబాబా కాంప్లెక్స్,
కార్పొరేషన్ బ్యాంకు ప్రక్కన
ట్రంకురోడ్డు, నెల్లూరు.
మొట్టమొదటి సారిగా
జపాన్‌వారి సరికొత్త
కంప్యూటరైజ్డ్ టెక్నాలజీతో
మీ సర్టిఫికేట్లకు, డాక్యుమెంట్లకు, ఇండ్ల ప్లానులకు స్పష్టమైన కాపీలను తక్కువ ధరతో అందించగలము:
ప్రొప్రయిటర్: ఎ. రమేష్

శివారెడ్డి పద్యాలు

రమణ మహర్షి వర్ధంతి

లోకమునకు నీవు కైవల్యమిచ్చావు,
వర్యకటమును పేర్మి మరచినావు
నీవు నీతిరక్ష నీ ప్రేమ శక్తి యమ్మ
వింతగాదుప్ప బ్రహ్మవేత్త రమణ!

కాగితాలెల్ల, కాల్చి పోల్ల
దేవాలయమ్మటు తిరగబడ్డ
నడుమ నిమ్మనిస్తె పదలానికటోడు
హొయ్యకాక తిరిగి పుట్టబోడు

ఎక్కడుంటి స్వర్గమేదుంటి నరకమ్ము
ఇక్కడుంటి ఎగువ అక్కడుంటి
బయటకెళ్లు వినము, బ్రహ్మర్షి నానంశ
యావ్ని తీర్పు తమకు అన్ని తెలుసు!

కార్యరాదు వెంట బంధుమిత్రులురాదు
పుత్రులాకవురాదు పోయ్యేనాడు
అన్ని చూస్తు నడుమ అరచిలావరులారు
దీనికేది మందు తెలుపు రమణ!

అస్తిపాస్తి వుంచి అర్థాలు మాటించి
మోసమూల్ల దబ్బు మూటలుకుంచి
పైన అన్నలాలు పదుగెత్తిపోలారు
మొంచి అబ్బు దీని మంతమేయ్య

దరిదాలందాళ్లు, దంగురంగుల చీర్లు,
పెద్ద పెద్ద మేడ్లు పెట్టుగలవు
కడుపుగాలిన ప్తై కాటమ్మ వేసెయ్య
ముష్టిచెట్టు నాకు ముక్తిలేదు!

ముఖ్యమంత్రినన్న మోమాటపడటోడు
కటికబేదనన్న కనికరీడు
కాలమృత్యువన్ను కలికింది తీరత్తి
బత్తిమైపోయాక బ్రదుకనీదు

అదె పలుబడేళ్ళు అదనాదలమువచ్చి
కవిని నేను తమ్మ కళ్ళలాచి
వర్దమొకటి వ్రాసి పారితోషికమిచ్చి
అయిద గోల్డ నేను అయ్య రమణ!

అభినందన వ్యాసం (4వ పేజీ కొరవ)

తంజావూరు పరిశోధనా దక్షతకు తార్కాణాలై తమిళ సాహిత్యాన్ని తెలుగువారికి పరిచయంచేవిస్తాయి. వారు రచించిన 'తమిళవిందు' వ్యాససంపుటి వారి ప్రతిభకు నిదర్శనము. ఈ గ్రంథానికి తెలుగు విశ్వవిద్యాలయం వారి బహుమతి లభించడం విశేషం.

ఆంధ్ర సాహిత్యాన్ని ఆంగ్లభాషలోనికి అనువదించి మన సాహిత్యపటిమను వివరించినవారు వేళ్ళమీద లెక్కింపదగినవారే. వారిలో శర్మగారూ ఒకరు కావడం మనం గర్వించదగ్గవిషయం. "The Ramayana in Telugu and English- A Comparitive Study" అన్న శర్మగారి గ్రంథం ఈ కోవలో అద్వితీయమైనది. ఇది తమిళ, మలయాళ, మరాఠీ, హిందీ భాషలలోనికి పరివర్తించబడినది. "Land marks in Telugu Literature "అనే తెలుగు సాహిత్యచరిత్ర "Palkuriki Somanatha" అనే గ్రంథం, ఇంకా అనేక ఆంగ్ల వ్యాసాలు శర్మగారి ఆంగ్ల భాషా వైదుష్యానికి అద్దంపట్టాయి. శాంత సాహిత్యంలోను, కథాసాహిత్యం లోను శర్మగారి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. దక్షిణాఫ్రికాలోని బాలబాలికలకు వీరి సంపాదకత్వాన వెలువడిన "బాల పద్యాలు" పాఠ్యపుస్తకంగా నిర్ణయింపబడింది.

ఆంగ్ల, మలయాళ భాషల నుండి కూడా శర్మగారు కొన్ని గ్రంథాలను తెలుగులో అనువదించియున్నారు.

రాధాకృష్ణశర్మగారి సంపాదకత్వంలో "A Pictorial Medium Dictionary"- సచిత్రమైన "ఇంగ్లీషు-ఇంగ్లీషు- తెలుగునిఘంటువు" 1964లోనే ప్రచురించబడింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు 1979లో ప్రచురించిన త్రిభాషానిఘంటువు తమిళ విభాగానికి శర్మగారు సంపాదకులుగా వ్యవహరించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో శిథిలావస్థలో వుండిన "తొలి తమిళ - తెలుగు నిఘంటువు" ను వెలుగులోనికితెచ్చి ఆ నిఘంటు ముద్రణావశ్యకతను వివరిస్తూ వారు వ్రాసిన వ్యాసము అమూల్యమైనది. ఈనాడు శర్మగారి "తెలుగు తమిళ నిఘంటువు" కూర్పులో నిమగ్నులై వుండడం మన తెలుగువారికి ఆనందప్రదమైన విషయం.

విమర్శకుడుగా, వ్యాసకర్తగా ఆల్లా రాధాకృష్ణశర్మగారు సముపార్జించుకున్న స్థానము అద్వితీయమైనది. వారి "వ్యాసమంజూష", "తెనుగు విందు", "మదరాసు తెలుగు" చదువునేర్చిన ప్రతి ఒక్కరూ చదువదగిన గ్రంథాలు.

సత్యవేడు ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులుగా, మద్రాస్ సర్ త్యాగరాయ కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా, 1957 నుండి 1981 వరకు ఇరవైనాలుగేండ్లు మదరాసులోని కేంద్ర సాహిత్య అకాడమీ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించినదాది దాని ప్రాంత కార్యదర్శిగా నిరుపమానమైన భాషా సేవ కావించారు.

1981 నుండి మధురై కామరాజ్ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖాధ్యక్షులుగా ఎందరో పరిశోధకులకు తెలుగు భాషపై అభిరుచిని, అభినివేశాన్ని కలిగిస్తూ సహాయ సహకారాలందిస్తున్న శర్మగారికి తెలుగువారు ఎంతగానో ఋణపడియున్నారు.

బాల్యమందే కవితాలక్ష్మి శర్మగారిని వరించింది. నెల్లూరు వి. ఆర్. కళాశాలలో ఇంటర్మీడియేట్ చదివేరోజులలోనే "ప్రాచ్యభాషా పరిషత్" కు కార్యదర్శిగా పనిచేశారు. ఆపదవిపై పోటీచేస్తూ చెప్పిన ఆ తొలి అటవెలది పద్యము చూడండి. ఎంత సొగసుగావున్నదో.

"కార్యదర్శిపదవి కావలెనని కోరి
పోటిచేయుచుంటి; ఓటువేసి
నా సుహృత్తులార! నన్ను గెల్పించుడు
మరిమరి అడిగితిని, మరువవలదు"

శర్మగారు విద్వద్వంశంలో పుట్టినవారు. సంస్కృతాంధ్రభాషలలోను,హిందీలోను అపారమైన పాండిత్యాన్ని సంపాదించిన విద్వత్కవి చల్లా లక్ష్మీనారాయణ శాస్త్రిగారు వీరి తండ్రి. 6-1-1929 లో కృష్ణాజిల్లా సోమవరప్పాడులో జన్మించారు. కానీ జీవితమంతా తమిళనాడులోనే సాగింది. మొనమొన్ననే షష్టిపూర్తి సమ్మానం ఘనంగా మధురైలో జరపడం శర్మగారిపట్ల తమిళులకున్న ఆదరాభిమానాలకు ప్రతీక.

తన సర్వతోముఖమైన వైదుష్య విజ్ఞానాలను, నవనవోన్మేషమైన ప్రతిభాసామర్థ్యాలను, పరమ ప్రామాణికమైన పరిశోధనా పాటవమును, ఇంకనూ ఇతోధికంగా భాషాసేవకై, దేశసంస్కృతీ వికాసానికై, జాతిసమైక్యతకై వెచ్చించి కృషిచేసి ఆంధ్రుల కీర్తి ప్రతిష్ఠలను దిగంతరములవ్యాపింపజేస్తారని ఆశిస్తూ ఆయన కార్యనిర్వహణలో సాఫల్యం సిద్ధించాలని పరమేశ్వరుని ప్రార్థిస్తున్నాము.

(ఆధారము: శ్రీ ద్వా. నా. శాస్త్రిగారి "ద్రావిడ సాహిత్యసేతువు ఆచార్య చల్లా" అనే పుస్తకం. వారికి కృతజ్ఞతలు.) ★

సింహపురి (4వ పేజీ కొరవ)

రావు. సభకు ఆచార్య పి. సి. రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సభలో మాజీ శాసనసభ్యులు శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడు, జిల్లా ఫార్మర్స్ ఫోరం అధ్యక్షులు శ్రీ జక్కా రంగారెడ్డి, సహకారబ్యాంకు అధ్యక్షుడు శ్రీ సామంతు సుబ్బారెడ్డి తదితరులు ప్రసంగించారు.

జిల్లాకు 302 టీచర్ పోస్టులు

ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం క్రింద ఏకోపాధ్యాయపాఠశాలల్లో రెండవటీచర్‌ను నియమించేందుకు నెల్లూరు జిల్లాకు 302 టీచర్ పోస్టులు మంజూరుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిందని, విద్యార్హతలుపొందిన ప్రత్యేక ఉపాధ్యాయుల్లోగల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతోపాటు,హిందీ, తెలుగుపండితులు, పి.ఇ.టి.లు ఈపోస్టుల్లో రెగ్యులర్ అవుతారని ఎ. పి. టి. ఎఫ్. జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ ఇ. లక్ష్మణరావు తెలియజేస్తున్నారు.

జూనియర్ ఛేంబర్ క్లబ్

నెల్లూరు జూనియర్ ఛేంబర్ క్లబ్ ఉగాది సందర్భంగా 7 తేది సాంస్కృతిక పోటీలు టౌనుహాల్లో క్లబ్ అధ్యక్షుడు శ్రీ జె. ఎల్. నారాయణ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర జూనియర్ ఛేంబర్ ఉపాధ్యక్షుడు శ్రీ జె. వి. ప్రభాకరరావు ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ జె. సి. డి. కృష్ణారావు జూనియర్ ఛేంబర్ క్లబ్ గురించి ప్రసంగించారు. జి. ప్ర. ప. అధ్యక్షుడు శ్రీ దేగా నారసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతిప్రదానం చేశారు. ✈

కావలి కాలువ

(6వ పేజీ కొరవ)

కొండాపురం మండలం గ్రామాలలో పైరు కాపాడడానికి గండిపాళెంనుండి నీళ్లు తీసుకొనడానికి చేసిన ప్రయత్నం విడిచి కొట్టడంతో కావలి కాలువ పొడిగింపుపై అందరికీ ఆసక్తి కల్గినట్లుంది. అందుకే అక్కా వెంకయ్యగారితో సహా అందరు స్థానిక నాయకులు ఈ కాలువ అవసరం నొక్కి చెప్పినప్పటికీ మంత్రి రామనారాయణరెడ్డి గారు చేస్తానని చెప్పక, చెయ్యననీ తేల్చక తప్పించుకున్నారు. కావలి కాలువపై కాంగ్రెస్ ప్రభుత్వాలు 40 కోట్లు ఖర్చు పెడితే, ఎన్టీఆర్ 80 కోట్లు పెట్టాడని, ఇంకా ఎంతైనా ఖర్చు పెడతామని(ఎక్కడి నుంచి తెచ్చి) మామూలు ధంతకం చదివారాయన.

ఈ సదస్సులో రెవిన్యూ మంత్రి శ్రీ రూతాపాళ వీరయ్యచౌదరి, మాజీమంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చేర్మన్ శ్రీ ధనేకుల నరసింహం, మండలాధ్యక్షుడు కొండా దాసప్రసాద్, తెలుగుదేశం జిల్లా అధ్యక్షుడు శ్రీ యల్లసిరి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శుక్రమౌఢ్యమి

మేనెల 2 వ తేదితో శుక్రమౌఢ్యమి పూర్తి అగును.

ఏప్రెల్ తిథులు

చైత్రమాసము-

22 శని పాడ్యమి ఉ. 10-12 గం. వ.
23 ఆది విదియ ప. 11-38 గం. వ.
24 సోమ తదియ ప. 12-35 గం. వ.
25 మంగళ చతుర్థి ప. 12-54 గం. వ.
26 బుధ పంచమి ప. 12-58 గం. వ.
27 గురు షష్ఠి ప. 12-34 గం. వ.
28 శుక్ర సప్తమి ప. 11-38 గం. వ.

-న్వయంపాకుల శ్రీనివాసులు
ఎం. ఎ.



మద్రాసు తెలుగు అకాడమీ సభలో ప్రసంగిస్తున్న రావి కొండలరావు. ఎస్. జానకి అకాడమీ కార్యదర్శి టి. వి. కె. శాస్త్రి, నిప్పో అధినేత పి. ఓబులరెడ్డి; అలెగ్జాండర్ నుంచి సన్మానం అందుకుంటున్న ఉగాది సన్మానితులు— ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, అక్కినేని నాగేశ్వరరావు, కమలహాసన్, జయప్రద, వాణిశ్రీ, డాక్టర్ ఎం. బాలమురళీకృష్ణ, జంధ్యాల, రాళ్ళపల్లి, ఎ. వి. యం. శరవణన్, కె. వి. మహదేవన్, గుమ్మడి వెంకటేశ్వరరావు.

నెల్లూరులో గడిపిన దినాలే నాకు మధుర క్షణాలు

చెన్నపట్న పురవీధి సభారా లో తెలుగు ఒయాసిస్సులు రెండంటే రెండు; ఒకటి-కళాసాగర్, రెండు - మద్రాసు తెలుగు అకాడమి. కంకరరాళ్ల కరకర లను కలిపించవేసే కర్తవ్యమంతో చెవులు దూట్లుపోతేదే అరవభాషా గోలనుంచి విముక్తి పొంది; తీయతేనియ తెలుగు నుడి కారపు సొగసులను, సంగీత ధ్వనులను వినడానికి ఈ రెండు సంస్థలే తగిన వేదికలు నెల్లూరులోనో, విజయవాడలోనో వుండే వారికి నలుగురు తెలుగువారు ఒక చోట కలవడం అంటే నవ్వు పుట్టించవచ్చు-వింతగా వుండవచ్చు! కాని, ప్రవాసాంధ్రులుగా పరాయి రాష్ట్రంలో తలదాచుకుంటున్నవారికి, ఈ కలయిక ఒకవిధమైన భావావేశాన్ని, ఆత్మీయతను ప్రేరేపిస్తుంది. స్వంత ఇంటికి వెళ్ళివచ్చినంత మానసిక సంతృప్తి కల్గిస్తుంది. అందువల్లనే తెలుగుదనాన్ని, తెలుగు సంస్కృతిని ప్రతిబింబింపచేసే సంస్థలపట్ల అంత ఆదరణ, ఆప్యాయత.

9 తేది మద్రాసు తెలుగు అకాడమీ నిర్వహించిన "1989 ఉగాది పురస్కార" మహోత్సవం అంత దిగ్విజయమైందంటే కారణమదే. మైలాపూరులోని మ్యూజిక్ అకాడమీ హాలులో పొదుగుతున్న ప్రజ

మద్రాసు తెలుగు
అకాడమీ సభలో
గవర్నర్ అలెగ్జాండర్
గతస్మృతుల స్మరణ

లకు కళ్ళకుకట్టేంత అగత్యగాయమానంగా జరిపారీ ఉత్సవాన్ని. మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 9.30 వరకు చెప్ప రాని సందడి! హాలుపట్టనిజనం; మద్రాసు లోని ప్రతి తెలుగు ప్రముఖుడూ హాజరై అకాడమీపట్ల, తెలుగువారి ఐక్యతపట్ల తమ అభిమానాన్ని ప్రదర్శించారు. నిప్పో అధినేత శ్రీ పి. ఓబులరెడ్డిగారైతే అమెరికా నుంచి హాంకాంగ్, సింగపూర్ వంటి అర్ధ డాలర్ల ద్వారా, పలు విమానాలుమారి, ఈ ఉత్సవ వేళకు మద్రాసులో దిగి, రెండు మూడు గంటలు అందర్నీ పలుకరించి, అదే రాత్రి తిరిగి అమెరికాకు వెళ్ళిపోయారు దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు-ఈ అకాడమీ విశిష్టతను.

ఉత్సవాన్ని శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అధ్యక్షించారు. తమిళనాడు గవర్నరు డాక్టర్ పి సి అలెగ్జాండర్ ముఖ్య అతిథ్యం వహించారు. నెల్లై వీక్స్ క్రేతం, తన యవ్వన దశలో వి ఆర్ కాలేజి లెక్చ రర్‌గా తాను గడిపిన నాలుగేళ్ళ స్మృతులను నెమరువేశారాయన. తెలుగువారి ఆదరం చల వాత్సల్యాన్ని తాను నెల్లూరులోనే చవి చూశానని, అప్పటి రోజులే తన జీవితంలో తానెప్పటికీ మర్చిపోలేని మధురక్షణాలని అన్నారాయన.

వక్తి వుపన్యాసం ఇవ్వడంకాదు. రెండు గంటలపైచిలుకు సమయం ఓపికగా వెచ్చించి, వంద గుంటక్కుతినీ, అకాడమీ తరఫున ప్రతి సన్మానితుడ్నీ స్వయంగా సత్కరించారాయన.

అకాడమీ తెలుగు సంస్థ అయినప్పటికీ, అంధ్రేతరులను సైతం సత్కరించడం ద్వారా జాతీయ సమైక్యతను ప్రబోధిస్తున్నదని శ్రీ అక్కినేని ప్రశంసించారు; వ్యాపార, లౌకిక సరళి లేకుండా చందాలు, సావెనీర్లు లేకుండా నిస్వార్థంగా సంస్థను నిర్వహిస్తున్న శ్రీ పి. ఓబుల రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ టి. వి. కె. శాస్త్రి అకాడమీ విశేషాలను విన్పించారు. శ్రీ పి. ఓబుల రెడ్డి, డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి; డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, గవర్నర్ అలెగ్జాండర్‌ను శాలువతో సత్కరించారు. ప్రతి తెలుగువాడు గర్వపడదగిన గాయకుడు శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం చతురోక్తులతో, సమయోచిత వ్యాఖ్యలతో

కొరవ 11 వ పేజీలో

విశ్వామిత్రి సమ్మోహనాస్త్రంపై విప్లవమిత్రి బ్రహ్మాస్త్రం!

వింతల్లో వింతే మరి. గతంలో తెలుగు దేశం పార్టీలో ఉండి సమాచారశాఖ మంత్రిగా కొంతకాలం వెలగబెట్టినప్పుడు "మన నాయకుడు ఎన్.టి.ఆర్.ని ప్రధాని చేసి ఢిల్లీ ఎర్రకోట ఎక్కించేవరకు విశ్రమించను," అని ప్రగల్భాలు పలికిన చేగొండి హరిరామ జోగయ్య,ఎన్.టి.ఆర్. రూపొందించే "విశ్వామిత్ర"కు పోటీగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు అద్దంపట్టే రీతిలో "విప్లవమిత్ర" అనే చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు ప్రకటించడం తెలిసి, సినిమా రంగంలో చాలా మంది నవ్వుకున్నారు. "నవంబర్ 14 న లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ చిత్రం విడుదలవుతుంది. ఇది నిజ నిర్ధారణ చిత్రం. జన చైతన్య చిత్రం. ఈ చిత్రంలో విలన్ పేదవాడంటే కన్నెర్ర చేస్తాడు. కాని, ఆ ఎదుపు కనిపించకుండా మొసలి కన్నీరు కారుస్తాడు. పళ్ళు పటపటలాడిస్తాడు. కాని వినిపించకుండా వాగ్దానాలు చేస్తాడు. అతని మాట రామబాణం. మనసు రావణకాష్టం. నరకాసురుడు, బకాసురుడు, రావణాసురుడు, హిరణ్యకశిపుడు వంటి పెక్కుదుష్ట రాక్షసుల దుర్మార్గాన్ని పుణికి పుచ్చుకున్నవాడు. కుటిల రాజకీయాలకోసం అమాయకులకు అరచేతవైకుంఠం చూపించి-అశాశ్వతమైన త్రిశంకుస్వర్గంలో పడవేస్తూంటే, జనం నుంచి వచ్చిన నాయకుడు విప్లవమిత్ర జనంకోసం విప్లవశంఖం పూరిస్తాడు. విలన్ ప్రజలను ఎలా దోచుకుంటున్నాడో తెలియజెప్పి, ప్రజల కష్టాలకు కారకులైన స్వార్థ రాజకీయాలను ఏరివేసి, ప్రతిపల్లెను భూతల స్వర్గంగా మారుస్తాడు హీరో. నరకాసుర వధ చేసిన సత్యభామకు, మహిషాసుర మర్దనం చేసిన మహంకాళికి ప్రతిరూపంగా ఉంటుంది నాయిక. ఎన్. టి. ఆర్ ఎటువంటి రాజకీయ లబ్ధికోసం 'విశ్వామిత్ర' చిత్ర నిర్మాణాన్ని చేపట్టారో అటువంటి రాజ

—కొరవ 11 వ పేజీలో

"మేనక"కు శ్రీదేవికి తీరికేది?

"ఇదేదో సామెత చెప్పినట్లుంది. ఆయనెవరండి ఎవరో మాజీ మంత్రి అట. మా అమ్మాయి శ్రీ దేవి ఏదో చిత్రంలో కేబరేడాన్స్ చేసిందిగనుక మేనకపాత్రకు తగదని ప్రకటించారు? ఇంతకు మేనక దేవేంద్రిలోకంలో డాన్సర్ అని ఈయనకు తెలియదా? అసలు మా అమ్మాయి హిందీ చిత్రాలతో చాలా బిజీగావుంటే, 'విశ్వామిత్ర' చిత్రంలో నటించడానికి కాల్‌షీట్లు ఎక్కడున్నాయి? పైగా మేమంతా కాంగ్రెస్‌పార్టీకి చెందినవారం; తెలుగుదేశం వారి సినిమాల్లో మా అమ్మాయి ఎలా నటిస్తుంది? మా అమ్మాయి నటించదని తెలిసి, 'అందని ద్రాక్ష పుల్లన' అన్నట్లు ఈయన ప్రకటన ఏమిటండీ?" అంటూ మరకతీర కాసనసభ్యుడు, మాజీమంత్రి వర్రేగారి ప్రకటనకు శ్రీదేవి తల్లి రాజేశ్వరి విరుచుక పడింది.

"విశ్వామిత్ర" మళ్ళీ వాయిదా

ఎన్. టి. రామారావు ఏ ముహూర్తాన "బ్రహ్మర్షి విశ్వామిత్ర" చిత్రానికి శ్రీకారం చుట్టారోగాని, అది అంతకంతకు వాయిదా పడుతూనేవుంది. అసలీ ఏప్రిల్ 10 న షూటింగ్ ప్రారంభం కావలసింది. అన్ని ఏర్పాట్లూ చేశారు. ఆహ్వాన పత్రాలను అచ్చువేయించారుకూడా. కాని, రాష్ట్రంలో అనుక్షణం ఎదురుచూడని పరిస్థితులతో సతమతమవుతున్న ముఖ్య

మద్రాసు
సినిమా
వార్తలు

మంత్రికి "విశ్వామిత్ర" ను ఎప్పుడు మొదలుపెట్టాలో ఇంకా అయోమయంగా వుంది. తెలుగు, హిందీ భాషల్లో ప్రధాన పాత్రను నిర్వహిస్తూ, దర్శకత్వ భారాన్ని కూడా వహించాలి కదా! కాలం కలిసిరావడం లేదు పాపం!

గౌతమికి డూప్

ఇప్పుడు బిజీగావున్న గౌతమి తొలుత "భక్త కబీర్‌దాస్" చిత్రంలో రాజా అనే నటుడి ప్రేయసిగా నటించింది. కారణాంతరాలవల్ల ఆ చిత్రనిర్మాణం కుంటుపడింది. ఇంతలో గౌతమి నాయికగా ఎంతో ఎదిగిపోయింది. ఇటీవల ఆ చిత్రనిర్మాతలు ఆ చిత్రాన్ని పూర్తిచేయదలచి, గౌతమిని కాల్‌షీట్లు అడిగితే, "ఆ చిన్న హీరో పక్కన నేను ఇప్పుడు ఎలా నటించగలను?" అందట. నిర్మాతలు విధిలేక చిత్రీకరించవలసిన ఒక్క పాటను గౌతమికి బదులు డూప్‌తో తీయడానికి నిశ్చయించారు. రాజా చిన్ననటుడేంకాదు; "గృహప్రవేశం" లో జయసుధతో, "కృష్ణ పరమాత్మ" లో రాధికతో నటించాడు. నాగేశ్వర రావుతో ఒక చిత్ర నిర్మాణానికి వుపక్రమించాడుకూడా. తాను ఎదిగినందుకు తోటినటుని గురించి గౌతమి చులకనగా భావించడం పలువురికి బాధకల్గించింది. తానుకూడా ఒకప్పుడు చిన్ననటే అన్న విషయాన్ని గౌతమి విస్మరించరాదు.

పాపం, దీప!

దీప హాయిగా సినిమాలలో వేషాలు వేసుకుంటూండగా అనవసరంగా రాజకీయాలలోకి ప్రవేశించింది దాంతో సినిమా రంగానికి దూరమైంది. డిపాజిట్ కూడా పోగొట్టుకోవడంతో సినిమావారి దృష్టిలో మరింత చులకనైపోయింది. రెండేళ్ళక్రితం రేవతిలా రెండురంగాలకు దూరమవడంతో మళ్ళీ స్వాగతం పల్కింది. నిర్మాతలను అంటిపెట్టుకుంది. అయినా స్థిమితపడలేదు. గత్యంతరంలేక కేరళలోని కాసర్గ వెళ్ళిపోయింది. ఆ కన్నడి వైద్యలా అప్ప

—కొరవ 11 వ పేజీలో



జననం: 25-2-1884 మరణం: 14-4-1989

అశ్రు తర్పణం . . .

మా అభివృద్ధికి కారకుడు,
105 సంవత్సరాలు సుదీర్ఘ జీవనయాత్ర సాగించి,
మా అందరికి మార్గదర్శకుడైన

శ్రీ అయ్యగారి నర్సారెడ్డిగారు

అందరిని దుఃఖసాగరమున వుంచి 14-4-89 తేది శుక్రవారం
రాత్రి 2-30 గంటలకు దైవసాన్నిధ్యము చేరిరి

వారి ఉత్తరక్రియలు

26-4-89 తేది బుధవారం రాత్రి శిలాప్రతిష్ఠ

27-4-89 తేది బేస్తవారం ఉదయం శిలోద్వాసన

నెల్లూరుజిల్లా అనుమసముద్రంపేట (A. S. పేట) మండలం గుడిపాడులోని మా స్వగృహమున జరుగును. కావున బంధుమిత్రులు తెలియగోరుతాము. వారికి మా ప్రగాఢ

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

కొడుకులు – కోడళ్ళు:	కూతుళ్ళు – అల్లుళ్ళు:
అయ్యగారి శంకరారెడ్డి - సుబ్బమ్మ	సిద్దారెడ్డి సుబ్బమ్మ – నర్సారెడ్డి
సుబ్బారెడ్డి - కౌసల్యమ్మ	కరేటి అనసూయమ్మ – రమణారెడ్డి
వెంకురెడ్డి - ప్రమీలమ్మ	ఏటూరు కృష్ణమ్మ – మస్తానారెడ్డి
కోటారెడ్డి - పరమేశ్వరమ్మ	పామూరు సుదర్శన – జనార్ధనరెడ్డి

బావమరది: సిద్దారెడ్డి సుబ్బరామరెడ్డి – ఆదెమ్మ

మనుమళ్ళు — మనుమరాళ్ళు

అయ్యగారి మల్లిఖార్జునరెడ్డి, కృష్ణవేణి, కృష్ణారెడ్డి, జనార్ధనరెడ్డి, ప్రభాకరరెడ్డి, శివారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, శాంతి, మహీధరరెడ్డి, సతీష్‌రెడ్డి, తులసి, యం. స్వర్ణ, గోపాలరెడ్డి (హైదరాబాదు), కె. అరుణ, శేషారెడ్డి (పవ్వేరు), నెల్లూరు కోటారెడ్డి (వెంగారెడ్డిపాళెం), కె. రాజా, కె. మహిత (వెంకటగిరి గోపాల్‌రెడ్డి); వి. నారాయణరెడ్డి - ఆదిలక్ష్మమ్మ, అనితాస్టోర్సు, వింజమూరు (మిత్రులు).

ముద్దుగా బొద్దుగావున్న

ముద్దుల మావయ్య

నిర్మాత యస్. గోపాలరెడ్డి, దర్శకుడు కోడి రామకృష్ణ కాంబినేషన్‌తో భార్గవ ఆర్ట్ ప్రొడక్షన్స్ సంస్థ అందించిన మరో చిత్రం "ముద్దుల మావయ్య". పేరున్న కాంబినేషనంటే సహజంగా ఒక మంచి చిత్రంకోసం నిర్మాత స్వయంపర్యవేక్షణ, దర్శకుని శ్రమశక్తి అని నిరీక్షించటం అభిప్రాయం. ఆ నమ్మకం కాదనకుండా చెయ్యటంతో అన్నిరకముల సమ మేళవింపుతో వినోదం విశేషాల సంకలనంతో "ముద్దుల మావయ్య" ను రూపొందించారు. ముద్దుగా, బొద్దుగా సమస్థపరంగా వున్నారు ముద్దులమావయ్య.

ఆటు కథను, ఆటు సాంకేతిక విలువలను ప్రాధాన్యత సమకూర్చారు. కాలం గడిచే కొద్దీ ఫైట్లకు, డాన్సులకు ఇబ్బడిముబ్బడిగా విలువ పెరిగిపోతూవుంది. వాటికోసం యువప్రేక్షకులు తెగ ఆరాటపడిపోతు న్నారు. అనుక్షణం అనంతాన్ని పరీక్షించే కోడి రామకృష్ణ ప్రేక్షకులను అదరగొట్టే ఫైటింగులను, సరసశృంగారం మేళవించిన డాన్సులను పిలువన్నిచ్చి రోట్లా ఇరికించారు. బాలకృష్ణ స్పీడ్‌గా చేసిన ఫైట్లు, డాన్సుం దృశ్యాలు అభిమాన ప్రేక్షకుల కన్నులకు పండుగ, హృదయాలకు కమ్మని విందు.

కథాపరంగా ఆలోచిస్తే ఇందులో కొత్త దనం కనిపించదు. కాని దర్శకుడు కథ నంలో కొత్తదనం కనుపరచాడు. చిక్కని సన్నివేశాలను సృష్టించి, ఆ సన్నివేశాల్లో బిగిని గట్టిగాబిగించి గబగబా వేగంగా పరుగెత్తించారు చిత్రాన్ని.

కథగా చెప్పుకోవాలంటే ఇది పసిపిల్లల సెంటిమెంటుమ, అన్నాచెల్లెలు అనుబం ధాన్ని ఒకచోట జమచేసుకుంది. తల్లి చని పోతూ చెల్లెలు లక్ష్మి బాధ్యతను పసితనం లోనే అన్న రాజాకు ఎలా అప్పగించింది, రాజా తనచెల్లెల్ని ప్రాణానికి ప్రాణంగా ఎలా పెంచి పెద్దచేసింది, తనచెల్లెలు లక్ష్మిని (సీత), రంగారావు అనే సంఘవిద్రోహి కుమారుడు మోసంచేసి ఎలా వివాహంచేసు కుంది, ఆమెపీడ వదిలించుకునేందుకు ఎలా ఆమెను కత్తితోపొడిపించింది, కత్తిపోటుతిన్న అప్పు వదిలిపోయేటి సగటిట్టను ప్రస వించి తన బిడ్డను అన్నకు అప్పగించి ఎలా ప్రాణాలు విడిచింది, చెల్లెల్ని పోగొట్టుకున్న రాజా (బాలకృష్ణ) విజృం భించి తన చెల్లిని చంపిన వ్యక్తిని ఎలా హతమార్చింది, ఈ ముఖ్యకథనంతా జైలు నుండి తిరిగివచ్చిన రాజాద్వారా ఫ్లాష్ బ్యాక్‌లో గొప్పగా చూపబడింది. ఆ తర్వాత కథంతా రాజా తన ప్రియురాలు

చిత్ర సమీక్ష
గిద్దలూరు గోపాలరావు

(విజయశాంతి)తో డాన్సులు చేయటంతో, పగ, ప్రతీకారంతో విలన్ రంగారావును వేటాడి అగ్నికి ఆహుతి చెయ్యటంతో సరి పుచ్చుకుంటుంది. చివరన చిన్నారి మేన ల్లుడికి ముద్దులమావయ్యగా రాజా నిలిచి ఆ పసివాని భవిష్యత్తు చేపట్టారు.

పసిపిల్లల మనసులమీద సమాజం ఎలా చెడు ప్రభావం విసిరి తప్పదారి పట్టి స్తుందో పసితనంలో వున్న రాజా పై తక్కువగా చూపబడింది. తన చెల్లిని పోషిం చేందుకు రాజా దొంగగా మారుతాడు.

ఎదుటివారు గుండెపగిలేలా ఏడుస్తుంటె, పెదవి కదపకుండా కత్తి కోతలా నవ్వే నరహంతకుడైన రంగారావు ఏదో ప్రాజెక్టు నిర్మించే మిషతో ఇండ్ల నివేశ స్థలాలను అపహరించేందుకు మధ్య కుటుంబీకుల బ్రోకులతో సాగించిన వ్యాపారం ఈనాటి సమాజంలోని నిరంకుశత్వానికి నిజ రూపంగా నిలిచింది.

రంగారావు కుమారుడు లక్ష్మిని ప్రేమిం చటం, పెళ్ళాడటం, ఇద్దరూ కారులో ప్రయాణంచేస్తూ అతనుఅదృశ్యంకావటం, ఆవల తన నిజరూపం బైటపెట్టటం, భర్త కోసం బెంగపెట్టుకున్న లక్ష్మికి, రాజా ప్రియురాలు విజయ, లక్ష్మిభర్త ఢిల్లీనుండి ఉత్తరాలు వ్రాసినట్టు ఓర్పుగా ఉత్తరాలు వ్రాయటం, లక్ష్మి ఆ ఉత్తరాలు చదువు కొని మనశ్శాంతితో వుండటం, ఒక సం దర్భంలో ఆ ఉత్తరాలు తాను వ్రాశానని విజయ వెల్లడిచెయ్యటం, ఈ అన్ని సన్ని వేశాల్లో కథ మంచి మలుపులుతిరిగి ప్రేక్ష కుల్ని చదువకు తీసుకుపోతుంది.

గర్భవతిగావున్న లక్ష్మి, భర్త కత్తి పోటుకు గురై చితిలోపడి ప్రసవవేదన అనుభవిస్తున్నప్పుడు చుట్టుప్రక్కల ఆడ వాళ్లు తలాఒకచేయి వెయ్య దరిపట్టినట్టు చుట్టూ కట్టుకొని ఆమె మానం కాపాడి సుఖప్రసవ వానికి తోడ్పడినందుకు, ప్రేక్షకులు ఐదువు దింపుకున్నట్లు నిట్టూర్పు విడుస్తారు. మెచ్చుకోతగ్గ సన్నివేశం.

తనచెల్లి జాగ్లిమ మాట్లాడుతుంటే రాజా సంతోషించటం, తల్లిదండ్రిలేనివారికి తల్లి దండ్రి అంతా తానేనంటూ అన్నాచెల్లెలు చెమ్మదక్కించినట్టు అరచేతులతో తట్టు కోవటం తమాషాగావుంది. చివరన, తల్లి దండ్రి లేని చిన్నిమేనల్లుడు ఇదేవిధంగా ముద్దులమావయ్యతో అరచేతులు తట్టిం ఇంకా తమాషాగావుంది.

నరహంతకుడైన రంగారావును నాలుగు గోడలమధ్య ఉరితీయకుండా అతనిమెడకు ఉరిత్రాడు బిగించి వీధిలో రాజా ఈడ్చు కొచ్చి పీడిత ప్రజల సమక్షంలో నడివీధిలో తగలబెట్టడం గొప్పగావుంది. కాని అతని మనడిలేర రంగారావు చితికి కొరివిపెట్టించ కుండా పీడితజనం అందరిచేత తగల బెట్టించివుంటె బాగా కసితీరినట్టువుండేది.

బాలకృష్ణకు బాగా నటించే అవకాశం చిక్కింది. జోరుగా నటించారు. ఫైటింగులు డాన్సులవిషయంలో చెప్పనవసరంలేదు. ఎబోర్చీ రావత్ లావు తగ్గితే బాగుం టుంది. ఇతనితర్వాత, సీత, రామారావు పాత్రధారిని చెప్పుకోవచ్చు. విజయశాంతికి అవకాశంలేదు. చిదంబరం పనికొచ్చే నటుడు. 'మామయ్య పిలుపే మాఇంట'- ఈపాట బాగుంది. మహదేవన్ సంగీతం, గణేశ్‌పాత్రో మాటలు బాగున్నాయి. ఎడి టింగ్ ఫోటోగ్రఫీ బెస్టు. ★

"ముద్దుల మావయ్య"లో విజయశాంతి, సీత, బాలకృష్ణ!

డాన్సులకే అవకాశాలు వచ్చాయి. మను గడకు ఏమైతేనేం.-అనుకుంది. ఇటీవలం చాలా తమిళచిత్రాలలోనూ బుక్‌అయింది. ఒక చిత్రం షూటింగ్‌కు పోతున్నపుడు, ఆమె కారునుంచిదిగి, మేకప్ రూంలోకి వెళ్ళేలోగానే మెడలోంచి మంగళ సూత్రాన్నితీసి, ప్రక్కనున్న ఆయా చేతిలో వుంచేసింది. అది చాలామందిచూప రులకు బాధకలిగించింది. ఆసమయంలో ఆమెభర్త అప్పారావు అక్కడవుండి వుంటే, మరింత బాధపడివుండేవాడు. ఆమె ఆ పవిత్రమైన తాళిబొట్టును పబ్లిక్‌గా ఎందుకు తీసేయాలి? షూటింగ్‌సమయంలో ఆమె మెడలో అది వుండకూడదనే అను కుందాం. అలాంటప్పుడు మేకప్ రూంలోకి వెళ్ళాక దాన్ని తీసెయ్యవచ్చుగా? కొందరు వివాహితతారలు కన్యగా నటించవలసివచ్చి నప్పుడు పవిత్రమైన మంగళసూత్రం కనిపించకుండా జాకెట్‌లోనే మరుగుపరచు కోవడమూ కద్దు. కాని, అనూజ సెక్సీదుస్తు లలో కనిపించాలి. అందుకే ఆమెకా అవస్థ!

నెల్లూరీయుని చిత్రంలో చిరంజీవి

అమర్‌నాథ్‌రెడ్డి నిర్మించే చిత్రంలో చిరంజీవి, అమల నాయకా నాయికలు. జూన్‌లో షూటింగ్ ప్రారంభమై, అగస్టులో పూర్తవుతుంది. దర్శకత్వం: రవిరాజా పినిశెట్టి.

తార దోపిడి

ఆ తారకు మద్రాసులో ప్రస్తుతం నివ సిస్తున్న వసంతివాక మరో అయిదారు భవంతులున్నాయి. స్వస్థలం రాజమండ్రిలో పొలాలు, మామిడితోపులు, కొబ్బరితోటలు చాలా వున్నాయి. బొంబాయిలో ఒక ఫ్లాట్ వుంది. ఆ ఇంట్లో నగలు, నగదుకు కొదువలేదు. కాలుమీద కాలువేసుకుని కూర్చుని తిన్నా తరతరాలకూ తరగని సంపదవుంది. కోటీశ్వరుడైన భర్త చాలి కాడు. అయినా, డబ్బుకోసం గడ్డితినే రక మని మరోసారి నిరూపించుకుంది. ఒక చీరలవ్యాపారి తన చీరల ప్రకటన చిత్రంలో పాల్గొనమని అడిగితే ఆతార అత్యధిక పారితోషికం అడిగింది. ఆ చీరలవ్యాపారి అంగీకరించక తప్పలేదు. ఎన్నోరకాల చీరలతో ఆమె పోజిచ్చింది. షూటింగంతా అరగంటలోనే జరిగి పోయింది. ఆమె పారితోషికం పుచ్చు కున్నాక ఆ ఇరవై చీరలనూ తనగదికి చేరవేయబోతే, ఆ వ్యాపారి నిర్ఘాంత పోయాడు! "ఏమిటమ్మా, నీకు పారితో షికం ఇచ్చేశాముగా? చీరలుకూడా ఎందుకు తీసుకుంటున్నారు?" అని అడిగేశాడు. "ఏమిటి నువ్విచ్చిన ముష్టి పారితోషికం! నేను కట్టుకున్న చీరలన్నీ నాకే ఇచ్చేయా లని తెలియని ఏం వ్యాపారివయ్యా!" అన్నదట ఆ తార, పాపం, ఆ వ్యాపారి నోరు మూసుకుని వెళ్ళిపోయాడు. ఇంతకీ ఆతార ఎవరనుకున్నారు? జయప్రద!

మధురక్షణాలు

(9 వ పేజి తరువాయి)

తామెంటరీచేసి, "సుదీర్ఘ సుభాసన" పేసు గును తొలిగింపచేశారు. తెలుగురాష్ట్ర ప్రభుత్వంతరపున సమాచార మంత్రి శ్రీ కె. వివేకానంద హాజరైనారు. అకాడమీ కార్యదర్శి శ్రీ రావి కొండలరావు తొలుత స్వాగతం పల్కారు; నృత్యకళాకారిణి డాక్టర్ వర్మ సుబ్రహ్మణ్యం, శ్రీమతి ఎస్. జానకి ఉగాది జ్యోతి వెలిగించారు. అశ్విని, రోహిణి పంచాంగ శ్రవణం చేశారు. శ్రీ కె. రామకృష్ణ పద్యాలు పఠించారు.

శ్రీమతి ఉమామురళీకృష్ణ భరతనాట్యం; శ్రీ రావ్వపల్లి 'జట్టిహాసం' మోనోలాగ్; శ్రీ గొల్లపూడి మారుతిరావు గిరీశం ఏక పాత్రాభినయం; కోట శ్రీనివాసరావు, సూర్యకాంతం, సాక్షిరంగారావు, సుత్తివేలు, బ్రహ్మానందం, మురళీమోహన్ వగైరాల హాస్య నాటకం...ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలెన్నో జరిగాయి

మొత్తంమీద ఈ అకాడమీ ఉత్సవాలు ప్రతి ఉగాదినాడు మద్రాసులోని ప్రతి తెలుగువారికీ అపరిమితమైన మానసికాహ్లా దాన్ని కల్గిస్తున్నాయి.

ఈ సభలో సన్మానితుల జాబితా కొండ చేంతా రావంత వుంది. ఇదివరకే ఆ పేర్లన్నీ ప్రచురించాం కాబట్టి ఇప్పుడు ఇవ్వడంలేదు. ★

విప్లవ మిత్రి

(9వ పేజీ తరువాయి)

కీయ లబ్ధికే ఎన్.టి.ఆర్. కు వ్యతిరేకంగా పొందడానికి నేను 'విప్లవమిత్ర' చిత్రనిర్మా ణానికి నడుంకట్టాను. ఆయన 'విశ్వామిత్ర' సమ్మోహనాస్త్రం అయితే, నా 'విప్లవ మిత్ర' దానిపై సంధిస్తున్న బ్రహ్మాస్త్రం! కథ నేనే సమకూర్చాను,' అన్నారు జోగయ్య. ఈయన గతంలో "బంగారు తల్లి, కృష్ణవేణి, చిలకమ్మచెప్పింది, కుక్క కాటుకు చెప్పుదెబ్బ, అగ్నిపుష్పం" చిత్రా లను నిర్మించిన విషయం చాలామందికి తెలుసు. ఈయన మంత్రిగా వున్నప్పుడు 'చిలకమ్మ చెప్పింది' చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వ అవార్డు ప్రకటించారు. కాని అది ఒక మలయాళచిత్రానికి కాపీకదా అని చాలామంది గొడవచేయగా ఆ అవార్డు ఉపసంహరించబడింది. ★

సినిమా

(9వ పేజీ తరువాయి)

త్రిలో చేర్చబడింది. ఆమెను యూర్డానికి ఎవరినీ అక్కడ అనుమతించడంలేదు. పాపం, ఎటువంటి దీపకు ఎటువంటి దుర్గతి పట్టింది!

తాళికిపట్టినగతి

ఆ నూజ ది గుంటూరు. సినిమాలలో మందివేషాలకు ప్రయత్నించింది. ఆమె అవయవసౌష్ఠవానికి అనుగుణంగా సెక్సీ

జిల్లావార్తలు

(6వ పేజీ తరువాయి)

వేయుటేదని, కాలర్ల సమాచారపుజాలు తీసు కన్నవాడు లోగడ తెలిపిన గడువులోగా వెళ్లి అడిగి ఉజాలుపొందాలని కలెక్టర్ తెలియజేస్తున్నారు.

మొలగనూరు అర్ధరాత్రి ప్రారంభోత్సవం!

మొలగనూరు పంచాయతీ కార్యాలయ భవనానికి, సర్పంచ్ ఎరుక లేకుండా, కార్యక్రమం ముందు ప్రకటించకుండా, అధికార్ల సహకారంలేకుండా, శ్రీ వ. రేణ్మి శ్రీ వేగా నారసింహారెడ్డిసమక్షంలో, దాకాడు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి 12 తేది అర్ధరాత్రి సమయంలో, కారు హెడ్‌లైట్ల వెలుగులో మవంగా ప్రారంభోత్సవం జరిపించారట. ఎస్. సి. రెడ్డిగారు!

ఈ కమిటీమంలా ఆ రోజు రాత్రి 11 గంటలకు జి పట్టి.వ. హైస్కూలు వార్షికోత్సవం, లో జ నా ది సర్వకార్యక్రమాలు రాత్రి 11 గంటలకు ముగించుకొని అప్పటి కప్పుడు మొలగనూరు బయలుదేరిపోయి ఈ పవకార్యం చేసివచ్చారట. ఈనాడు దినపత్రికలో మాత్రం వేరే బొమ్మ క్రింద మొలగనూరు ప్రారంభోత్సవంగా వ్రాయించుకున్నారట. మొలగనూరు సర్పంచ్ గిరిజనుడు. గిరిజనుడు కాబట్టే అతనితోచెప్పి చేసేదేమిటి అనే నిర్లక్ష్యవైఖరితో చంద్రశేఖరరెడ్డిగారు ఈ పని చేశారని, ఇది గిరిజనులవంటి బలహీన వర్గాలవారిని అవమానించడమేనని ఆ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.

ఈ సమాచారం చెప్పినవాడు ఎవరో పగవాడుకాడు; నల్లపరెడ్డివారి సమ్మిస జంకే. షష్టిపూర్తి కూడా జరుపుకున్న చంద్రశేఖరరెడ్డిగారి వక్ర బుద్ధిలో ఇక మార్పేమి వస్తుందిలెమ్మనే విషాన్ని ప్రకటిస్తున్నారు ఆ మిత్రుడు.

నల్లపరెడ్డి పోరటంమధ్య రగిలిన వివాదాల వారి అభిమానులను రెండుగా చీలిపోయాయేమి? సమయము, సందర్భము వచ్చినపుడు వెల్లడికావాలి!

కావలిలో అంబేద్కర్ జయంతి

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 98 వ జయంతి సందర్భంగా కావలిలో దళిత సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించింది. కావలి పురపాలక సంఘం పార్కులోని అంబేద్కర్ విగ్రహానికి కావలి అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేటు శ్రీ కె. వీరరాఘవులు, ఆర్. డి. ఓ. శ్రీ జి. ఎస్. ఆర్. గాంధి పూలమాలలు వేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటాన్ని టౌనులో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం కావలిశాఖ అధ్యక్షుడు దాసరి ఎలమంద తదితర దళిత సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కావలి ఎ. బి. ఎం. కాలేజి స్థల విక్రయంపై స్టే

కావలి ఎ. బి. యం. కాలేజికి చెందిన యం 8-60 సెంట్ల భూమి అమ్మకాలను నిషేధిస్తూ కావలి కోర్టు మునసబ్ శ్రీ ఎల్. రవిబాబు స్టే ఇచ్చారు. ఎ. బి. ఎం. కళాశాల ఆవరణలోని ఈ భూమిని విద్యార్థి వృద్ధి కార్యక్రమాలకే వినియోగించాలని, ఈ ఆస్తులు ట్రస్టుబోర్డుకే చెందినవన్నాయి కాబట్టి అమ్మకానికి వీలులేదని 1980 సం వత్సరంలో కోర్టులో దావా వేయబడింది. వి. దేవదానం, యం. వర్గీస్ బాపు తదితరులు కావలి పురప్రజలు తరఫున ప్రతినిధిగా హోదాలో ఈ కేసును కోర్టులో దాఖలుచేశారు. ఆ యితే ఈ స్థలంలోనికి ఇప్పటికే అనేకమంది డబ్బు చెల్లించారు. ప్రజాహిత కార్యక్రమాలకు వినియోగించవలసిన స్థలాన్ని సంస్థ యాజమాన్యానికి చెందిన వ్యక్తులు కాజేయకుండా కోర్టు స్టే ఇవ్వడం సంతోషించదగ్గవిషయం.

మైనింగ్ మోసం

(6వ పేజీ తరువాయి)

తాము ఇంజనీరింగు డిగ్రీతో సమానమైన పత్రమిస్తామని స్పష్టంగా వ్రాయక పోయినా - ఆ అర్థం స్ఫురింపజేస్తారు. 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్' అనే తాలి పేరు ప్రసిద్ధ ప్రభుత్వ విద్యాసంస్థలైన ఐ ఐ టి లను తలపింపచేస్తాయి. ఈ సంస్థల విజయ రహస్యంలోని కీలకం అంతా ఇక్కడే వుంటుంది.

గనులు ఎక్కువగావున్న బీహార్ వంటి రాష్ట్రాల విద్యార్థులను ఈ పత్రికటనలు అయస్కాంతంవలె ఆకర్షిస్తున్నాయి. వేలకువేలు ఖర్చుపెట్టి, ఈ సంస్థల నిర్వాహకులను కోటీశ్వరులను చేస్తున్నారు.

అయితే వచ్చిన చిక్కల్లా, అధికారికంగా ఈ సంస్థల వ్యాపారాన్ని తప్పు పట్టేందుకు ఎవరికీ అధికారంలేదు. ఎవరో కొందరు విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదుపై నెల్లూరు జాయింట్ కలెక్టరు, గూడూరు సబ్‌కలెక్టరు ఈ సంస్థల కార్యాలయాలపై దాడులు చేసినా, వాటివల్ల ఈ సంస్థల వ్యాపారం నిల్చిపోగలదని ఆశించలేము. విద్యార్థులలోనే వాస్తవం తెలుసుకోగలిగిన తెలివి వుంటే తప్ప ఇలాంటి నివారించగల్గిన మోసంకాదు; నిరూపించగల్గిందికాదు. ★

Edited, Printed & Publishedby N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001